ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శుక్రవారం 17, అక్టోబర్ 2025 16 పేజీలు





# పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

16లో



లొంగిపోవడానికి తరలివస్తున్న మావోయిస్టులు



# అంతిమ దశలో.. మావోయిజం

**చర్ల, అక్టోబర్ 16, ( ప్రభాతవార్త ) :** ఐదు దశాబ్దాల పాటు దేశ వ్యాప్తంగా మావోయిస్టులకు పట్టున్న ప్రాంతాలతో పాటు దండకారణ్యన్ని అక్కడ ప్రభుత్వం తో పాటు సమానంగా సామాంతర పాలన నడిపిన నక్సల్స్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఆపరేషన్ కాగార్ తో కాకా వికలం అవుతుంది.ఆయుధాలు విడి జనజీవ స్రవంతిలో కలవాలి లేదంటే మావోయిస్టుల అంతం తప్పదని కేంద్ర హోంశాఖ మంత్రి పలుమార్లు ప్రకటించారు. 2026 మార్చి 31 కల్లా మావోయిస్టు రహిత భారత్ ను చూస్తారని డెడ్ లైన్ విధించి సంచలనం కలిగించారు. అనుకున్న గడువుకల్లా మావోల ఏరివేత సాధ్యమా అని అనేక అనేక చర్చలు జరిగిన సందర్భాలు ఉన్నాయి.తాజా సంఘటనలు నేటి పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తే మావోయిజం అంతిమ దశకు చేరిందా అన్న సందేశాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి.

**వరుస లొంగుబాట్లు**

**నేడు జగ్దల్ పూర్ భారీ సభ**

**హాజరుకానున్న ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి**

**ఆశన్నతో పాటు మరికొందరు అగ్రనేతలు**

**170 మందికి పైగా లొంగుబాటుకు కార్యచరణ**

**రెండురోజుల్లో 258 లొంగుబాటు : అమిత్ షా ట్వట్**

**నేడు ఉత్తర్ బస్తర్ అబుజ్ మఢ్ నక్సల్స్ రహిత ప్రాంతం : సిజి సిఎం విష్ణుదేవ్ సాయి**

వరసు లొంగుబాట్లు ఎన్ కౌంటర్లు మావోయిస్టు పార్టీని కోలుకోని దెబ్బతీసింది. మరణమే తప్ప శరణం ఉండదని భావించిన కొందరు కేంద్ర కమిటీ సభ్యులు రాష్ట్ర కమిటీ సభ్యులు ఏరియా కమిటీ సభ్యులు లొంగుబాటు సిద్ధం అయ్యారు. కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ తోపాటు 60 మంది వివిధ కేడర్లకు చెందిన మావోలు గడ్చిరోలి మహరాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో లొంగిపోయిన రెండురోజుకు మరో 170 మంది మావోయిస్టులు చత్తీస్‌గఢ్ ప్రభుత్వం ముందు లొంగుబాటు సిద్ధం అయ్యారు.

### నేడు జగ్దల్ పూర్ సభ

మావోయిస్టు అగ్రనేత సెంట్రల్ కమిటీ మెంబర్ తక్కిళ్లపల్లి వాసుదేవరావుతోపాటు సొత్

2వ పేజీలో...





# కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి.. మన్మోహన్ సింగ్ పేరు



**క్యాబినేట్ నిర్ణయం**

**సీఎం రేవంత్‌కి మంత్రి తుమ్మల ధన్యవాదాలు**

**శాస్త్ర,విద్యా రంగాలకు తెలంగాణ ప్రభుత్వ బహుమానం**

**తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయం**

**ఆనందోత్సవాల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు**

**కొత్తగూడెం, అక్టోబర్ 16 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం మరో చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయాన్ని భారత మాజీ ప్రధానమంత్రి, ఆర్థిక సంస్కరణల శిల్పి డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరుతో ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన క్యాబినెట్

2వ పేజీలో...



2వ పేజీలో...

# స్త్రీ నిధిపై బకాయి బండ !

**ఇల్లందు రూరల్, ప్రభాతవార్త :** స్త్రీ నిధి అనేది తెలంగాణ రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాలు (ఎస్ హెచ్ జీ) లకు రుణాలను అందించే సంస్థ. మహిళా సాధికారతకు దో హపడుతుంది. ఎస్ హెచ్ జి సభ్యులు రుణాలు పొంది స్వయం ఉపాధి పొందే అవకాశం కల్పించింది. స్త్రీ నిధిలకు బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు ప్రభుత్వం అందజేస్తుంది. దీని ద్వారా ఆర్థికంగా మహిళలు బలోపేతం అవుతారని లక్ష్యం. కానీ ప్రభుత్వం అనుకుంటున్నా లక్ష్యం నీరుగారిపోతుంది. మంజూరైన నిధులకు చెదలు పడుతున్నాయి. లక్ష్యం అనుకున్న మేర సాధించకపోగా పైగా మండల వ్యాప్తంగా బకాయిల బండ స్త్రీ నిధి నెత్తిన పడింది. కొందరు తీసుకున్న రుణాలు రికవరీ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా అధికారులు

**ఇప్పటివరకు బకాయి పై సమావేశం నిర్వహించని జిల్లా అధికారులు**

**శ్రీ నిధి బకాయి ఇప్పటివరకు సుమారుగా రూ. 2 కోట్లు అంచనా**

**ఎన్నిసార్లు రుణాలు తీసుకుంటే అన్నిసార్లు వాటా ధనం చెల్లించాల్సిందే**

**ఆరు నెలలకు ఒకసారి అమలు గాని గేదెల రుణాలు**

**తెలంగాణలో లోన్లు తీసుకుంటే ఆంధ్రాలో బర్రెలు కొనాలంటున్న అధికారులు**

**బకాయిలను రికవరీ చేయడంలో విఫలమవుతున్న స్త్రీ నిధి సిబ్బంది**

## కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి మన్మోహన్ సింగ్ పేరు

(మొదటి పేజీ తరువాయి..)

సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో “మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ” తెలంగాణ విద్యా చరిత్రలో ఒక మైలురాయి. రాష్ట్ర ప్రభుత్వం చూపిన దూరదృష్టి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుంది. ఈ నిర్ణయం వెలువడగానే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల సీఎం రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపారు.

**మైనింగ్ కళాశాల నుండి విశ్వవిద్యాలయం...**

సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్ దేశంలోనే ఎక్కడాలేని విధంగా 300 ఎకరాలలో విశ్వ విద్యాలయం రూపుదిద్దుకుంది. అయితే ఇప్పటికే కొత్తగూడెం మైనింగ్ కళాశాలను అప్‌గ్రేడ్ చేస్తూ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ”గా కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు చేసింది. ఇప్పుడు విశ్వ విద్యాలయానికి మన్మోహన్ సింగ్ పేరు పెట్టడం విద్యా వ్యవస్థలో తన దృష్టికోణాన్ని మరింత స్పష్టంగా ప్రభుత్వం తెలియజేసినట్టయింది.

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విశేష కృషి...**

ఎర్త్ సైన్సెస్ కళాశాలను డా. మన్మోహన్ సింగ్ పేరు మీద ఏర్పాటు చేయడంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారు. మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా మార్చడంలోనూ, మన్మోహన్ సింగ్ పేరు ఖరారు చేయడంలోనూ ఆయన విశేష కృషి చేశారు. తమ జిల్లాకు విశ్వవిద్యాలయం దక్కడం ద్వారా తాను కలగన్న స్వప్నం సాకారమైందని తుమ్మల పేర్కొన్నారు. “రేవంత్ సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయం తెలంగాణ విద్యా రంగానికి కొత్త దిశను చూపుతుంది” అని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యార్థులకు మంచి విద్యావకాశాలు లభించే అవకాశాలు ఏర్పాడుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**300 ఎకరాల్లో అద్భుత ప్రాజెక్ట్ – దేశానికే తలమానికం...**

సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్ ఉన్న స్థావరంలోనే 300 ఎకరాల విస్తీర్ణంలో “మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ” రూపుదిద్దుకుంటోంది. అత్యాధునిక ల్యాబ్‌లు, అంతర్జాతీయ ప్రమాణాల పరిశోధనా సౌకర్యాలతో ఈ విశ్వవిద్యాలయం దేశంలోనే ఒక ప్రత్యేక మోడల్‌గా నిలవనుంది. ఇక్కడి నుండి వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యా, శాస్త్ర పరిశోధనల్లో ముందంజ వేయనున్నారు. భూవిజ్ఞానం, ఖనిజ వనరుల వినియోగం, పర్యావరణ సంరక్షణ వంటి రంగాల్లో పరిశోధనలు కొనసాగనున్నాయి.

**భవిష్యత్తు తరాల కోసం శాస్త్రీయ కేంద్రం...**

ఈ విశ్వవిద్యాలయంలో జియోకెమిస్ట్రీ, జియోఫిజిక్స్, ప్లానెటరీ జియాలజీ, స్ట్రక్చరల్ జియాలజీ, పర్యావరణ భూగర్భశాస్త్రం వంటి కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. భూగర్భ వనరుల పరిశోధనకు, దేశ సుస్థిర అభివృద్ధికి ఇది ప్రధాన కేంద్రమవుతుందని నిపుణులు భావిస్తున్నారు.

**భద్రాద్రి కొత్తగూడెం.. ఖనిజ సంపదకు నూతన గుర్తింపు...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహజ వనరులు, బొగ్గు, ఖనిజాలతో సమృద్ధిగా ఉంది. ఇది దక్షిణ భారతదేశానికి ఖనిజ నిధి”గా పరిగణించబడుతోంది. ఈ ప్రాంతంలో నేషనల్ హైవేకు సమీపంగా 300 ఎకరాల విస్తీర్ణంలో ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటవుతోంది. సమీపంలో ఐటీసీ పేపర్ బోర్డు, హెవీ వాటర్ ప్లాంట్, నావా లిమిటెడ్, ఫెరో ఎల్లాయ్ పరిశ్రమలు, విద్యుత్ ప్లాంట్లు ఉన్నాయి. అదేవిధంగా, 20 కిలోమీటర్ల దూరంలో ప్రతిపాదిత విమానాశ్రయం కూడా రానుంది. గోదావరి నది సమీపంలో ఉండడం వలన నీటి సమస్యలు ఉండవు.

**ఉపాధి అవకాశాల పునరుజ్జీవనం....**

విశ్వవిద్యాలయం ఏర్పాటుతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిరుద్యోగ యువతకు కొత్త అవకాశాలు లభించనున్నాయి. వేలాది మంది విద్యార్థులు ఉన్నత చదువులు పూర్తి చేసి పరిశోధన, పరిశ్రమల రంగాల్లో ఉద్యోగాలు పొందే అవకాశం ఉంది. అంతేకాకుండా ప్రత్యక్షంగా, పరోక్షంగా అక్కడి ప్రజలకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంటుంది.

**జాతీయస్థాయి గుర్తింపు – గర్వకారణం తెలంగాణకు....**

మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుతో తెలంగాణ విద్యా రంగం జాతీయస్థాయిలో కొత్త గుర్తింపు పొందనుంది. మాజీ ప్రధాని గౌరవార్థం ఈ పేరు పెట్టడం రాష్ట్రానికి గౌరవకారణం. భద్రాద్రి కొత్తగూడెం పేరు ఇకపై జాతీయ స్థాయిలో మారు మోగనుంది.

**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సంబరాలు....**

తెలంగాణ క్యాబినెట్ నిర్ణయంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆనందోత్సాహం వెల్లివిరిసింది. ప్రజలు, విద్యార్థులు, శాస్త్రవేత్తలు, ప్రజా ప్రతినిధులు విశ్వవిద్యాలయానికి మన్మోహన్ సింగ్ పేరు రావడం పట్ల గర్వంగా భావిస్తు న్నారు. విద్యార్థి సంఘాలు, ప్రజాసంస్థలు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తూ సంతోష వెలిబుచ్చుతున్నారు.

# అంతిమ దశలో మావోయిజం

(మొదటి పేజీ తరువాయి..)

బస్తర్ డివిజన్ కమిటీ సభ్యులు రాజమన్ రనిత రాజ సలాంతో పాటు మరికొందరు డివిజన్ కమిటీ సభ్యులు లొంగిపోయేందుకు బీజాపూర్ చేరుకున్నారు. వారిని ప్రత్యేక వాహనాల్లో జగ్ధల్ పూర్ తరలిస్తున్నారు. ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి హోం మంత్రి విజయ్ శర్మలు ఈ సభకు హాజరుకానున్నారు.

**నక్సల్స్ రహిత ప్రాంతం అబూజ్ మఢ్‌ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి.**

నక్సల్స్ రహిత భారత్ కు కృషిచేసిన హోం మంత్రి అమిత్ షా ముఖ్యమంత్రి విష్ణుదేవ్ దన్యవాదాలు తెలిపారు. ఉత్తర్ బస్తర్ అబూజ్ మఢ్ అటవి ప్రాంతం నేడు నక్సల్స్ రహిత ప్రాంతంగా మారిందని బస్తర్ లో శాంతి మరియు అభివృద్ధికి నాంది పలికిందని అన్నారు. గడిచిన రెండురోజుల్లో 258 మంది లొంగిపోయారని ప్రస్తుతం మావోయిజం ముగింపు అంచున ఉందన్నారు. గత 22 నెలల్లో సిజీ లో 477 మృతిచెందగా 2.110 మంది లొంగిపోయారని 1785 మందిని అరెస్టు చేసామని ఈ ఘనాంకాలు చత్తీస్‌గఢ్ లో నక్సల్స్ రహితం చేయాలని మా అంచంచల సంకల్పానికి నిదర్శనం అన్నారు. మార్చి 31 నక్సల్స్ రహితం చేయాలనే మా లక్షాణిని నేడు దగ్గరగా ఉన్నామని అన్నారు. మావోల అనివేతకు బస్తర్ ప్రాంత అభివృద్ధి కి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని మా భద్రతా బలగాలు చేపట్టిన సైనిక చర్య విజయం సాధించిందని అన్నారు.

**రెండురోజుల్లో 258 మంది లొంగుబాటు : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా**

చత్తీస్‌గఢ్ రెండురోజుల్లో 258 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు అమిత్ షా ఎక్స్ వేదిక గా ట్వట్ చేసారు. ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిపోవాలన్నారు.

## స్త్రీ నిధిపై బకాయి బండ !

(మొదటి పేజీ తరువాయి..)

మాత్రం ఒక్క సమావేశం నిర్వహించకుండా నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న అపవాదు, ఆరోపణలు ప్రజల నుండి బహిరంగంగా వినిపిస్తున్నాయి.

ఇల్లందు మండల వ్యాప్తంగా ఉన్న స్వయం సహాయక సంఘాలు (సెల్ఫ్ హెల్ప్ గ్రూప్) ద్వారా మహిళలు రుణాలను పొంది ఆర్థికంగా బలోపేతమై జీవనోపాధి పొందాలని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్త్రీ నిధి పథకాన్ని అమలు చేస్తుంది. మండలంలో ధనియాలపాడు, ఒడ్డుగూడెం, 21 ఏరియా, కొమరారం, మసివాగు ,బోయ తండా, పోచారం తదితర తండాల్లో స్త్రీ నిధి బకాయిలు కొన్ని లక్షల్లో పేరుకుపోయాయి. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చినప్పటికీ రెండు దఫాలుగా తొమ్మిది నెలలు మాత్రమే వడ్డీ లేని రుణాలు చెల్లించారు. ప్రస్తుతం స్త్రీ నిధికి వడ్డీలేని రుణాలు మంజూరు చేయడంలో విఫలమైంది. బ్యాంకు లింకేజీ మాత్రమే ఇస్తున్నారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు చెల్లించి ఆర్బటాన్ని ప్రదర్శించడంపై మహిళలు ఆవేదన చెందుతున్నారు. సుమారుగా ఇల్లందు మండల వ్యాప్తంగా నాలుగు ఐదు మండలాల్లో స్త్రీ నిధి బకాయిలు భారీగా పేరుకుపోయాయి. అధికారులు స్వయం సహాయక సంఘాలకు కల్పిస్తున్న అవగాహన, చైతన్యం, సమావేశాలు, కార్యక్రమాలు అన్ని నీరుగారిపోయాయి. వచ్చిన నిధులు ఎటు ఎటు వెళ్తున్నాయి అనేది ఎవరికీ తెలియడం లేదు. నిధులు సక్రమంగా వస్తే కొన్ని కోట్ల బకాయిలు ఎందుకు ఉన్నారనేది మండల వ్యాప్తంగా ఉన్న స్త్రీని ది అధికారులకు జిల్లా అధికారులు ప్రశ్నించాల్సింది ఉంది. మసివాగు, ఇందిరా నగర్, రేపల్లెవాడ పంచాయతీల్లో శ్రీనిధి బకాయిలు మాత్రం బాగానే పేరుకపోయాయి. అధికారులు ఈ పంచాయతీలపై ఎందుకు దృష్టి సారించడం లేదు జిల్లా అధికారులు కూడా ఒకసారి విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శ్రీనిధికి వడ్డీ లేని రుణాలను మంజూరు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వీరికి వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తామని చెప్పి నేటి వరకు ఇవ్వకపోవడంతో మహిళలు ఆందోళన చెందుతున్నారు. శ్రీనిధి కూడా వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ఎస్ హెచ్ జి బృందం సభ్యులు కోరుతున్నారు. గతంలో గ్రూప్ రెగ్యులర్ గా ఉంటే ఒక్కొక్కరికి రూ 5,12 వేలు అందజేసింది. ఇది గ్రూపులోని మహిళలకు ఏ విధంగా ఆర్థికంగా బలోపేతం చేస్తుందనే వాదనలు ఉన్నాయి. అదేవిధంగా గతంలో రెండు మండలాలు కలిపి అసిస్టెంట్ మేనేజర్ ఉండేవారు. ప్రస్తుతం 22 మండలాలకు నలుగురు మాత్రమే అసిస్టెంట్ మేనేజర్లు ఉన్నారు. ఐదు ఆరు మండలాలను ఒక్కొక్కరు చూసుకోవాల్సి వస్తుంది. దీంతో పని భారంతో పాటు పేరుకుపోయిన సమస్యలు తిష్ట వేస్తున్నాయి అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ ఇల్లందు ,టేకులపల్లి ,గుండాల, అల్లపల్లి, లక్ష్మీదేవిపల్లి, ఇల్లందు పట్టణ చూస్తున్నారు. యాసిన్ అనే అసిస్టెంట్ మేనేజర్ అశ్వారావుపేట ,దమ్మపేట ,అన్నపురెడ్డిపల్లి , చంద్రుగొండలను చూస్తున్నారు. సంపత్ అనే అసిస్టెంట్ మేనేజర్ అశ్వాపురం, మణుగూరు, బూర్గంపాడు, భద్రాచలం మండలాలకు విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో గౌతమి అనే మహిళా కూడా అసిస్టెంట్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తుంది. ప్రస్తుతం ఆ నలుగురు మాత్రమే విధులు నిర్వహించడంతో సమయం లేక స్త్రీనిధి డబ్బులు బకాయితో పాటు కొత్త రుణాలు మహిళలకు అందడం లేదు. గతంలో దివ్యా మహిళా అసిస్టెంట్ మేనేజర్ గా విధులు నిర్వహించి రిజైన్ చేసి వెళ్లిపోవడంతో ఉన్నవారితోనే నెట్టుకొస్తున్నారు. లోన్ కూడా మంజూరు కాకపోవడంతో బకాయిలు చెల్లించడంలో జాప్యం జరుగుతుందన్న ప్రచారం మరో కారణంగా మారింది. మండల వ్యాప్తంగా అసిస్టెంట్ మేనేజర్లను పెంచి విధులు అప్పగిస్తే బకాయిలు కొంత మేరా తగ్గుముఖం పట్టి దారిలో పడవచ్చని ప్రజల నుండి స్పష్టంగా వినిపిస్తుంది. అదేవిధంగా స్త్రీ నిధిలో రుణాలు తీసుకుంటే వాటాదనం చెల్లించాల్సి ఉంటుంది. లోనుకు ఒక్కసారి మాత్రమే వాటిదనం చెల్లించాలి, గ్రూపులో ఐదుగురు తీసుకుంటే ఐదుగురు వద్ద వాటాదనం వసూలు చేస్తారని సభ్యులు తెలియజేస్తున్నారు. ఇన్స్యూరెన్స్ ముందుగానే వసూలు చేస్తారు. లోను మంజూరైన లబ్ధిదారుల వద్ద నుండి వాటదనం కింద ముందే లోనుకు జమ కావడం వలన ఎన్నిసార్లు తీసుకున్న వాటాదనం జమ నిధులు ఎక్కడికి వెళ్తున్నాయి అనేది స్త్రీ నిధి సంస్థ తెలియజేయకుండా తిరకాసు పెడుతుంది. స్త్రీ నిధి బకాయిలతో ఇబ్బందులు పడుతున్న మహిళలు వీటిపై ఆశలు వదులుకొని ప్రైవేట్ మైక్రో ఫైనాన్స్ పై మక్కువ చూపిస్తున్నారు. బకాయిలను సకాలంలో సరిదిద్ది మరలా కావాల్సిన బృందం సభ్యులకు రుణాలు మంజూరు చేయకపోతే స్కీం డొల్లగా మారే అవకాశం ఉంది. ఇకపోతే బర్రెల లోన్లు ప్రస్తుతం ఇవ్వడం లేదు. ప్రతి సంవత్సరం బర్రెల లోన్లను స్త్రీ నిధి ద్వారా అందజేయాలి. గేదె స్కీంకు రూ 98 వేలు ఇస్తారు. తీసుకున్నవారు 48 నెలలు కట్టాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ ఒక విచిత్రం ఏమిటంటే తెలంగాణలో గేదెల రుణాలు తీసుకున్న వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గేదెలను కొనుగోలు చేయాలి. రుణాలు మంజూరు చేసిన అధికారులు గేదె లోన్లు తీసుకున్న వారిని ఆంధ్రాలో బర్రెలను కొనాలని ఒత్తిడి చేస్తున్నారు. తెలంగాణ అధికారులకు ఆంధ్ర బర్రెలకు కనెక్షన్ ఏమిటో అనేది అర్థం కావడం లేదని లోన్లు తీసుకున్న వారు ఆశ్చర్యానికి గురవుతున్నారు. ప్రస్తుతం ఈ స్కీం కూడా మరుగున పడింది. అదేవిధంగా మహిళా శక్తి క్యాంటీన్లకు ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుంది. సుదిమల్ల, రొంపేడు ,చర్లసముద్రం తదితర పంచాయతీల్లో మహిళ క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు బ్యాంకు వారు సహకారం అందజేస్తున్న మహిళలు ముందుకు రాకపోవడం బాధాకరం. ప్రస్తుతం జిల్లాలో మణుగూరు, భద్రాచలం మండలాల్లో మహిళా శక్తి క్యాంటీన్లు ఉన్నాయి. ఇల్లందు ,కొత్తగూడెం మున్సిపాలిటీలో ఒక్కొక్కటి చొప్పున క్యాంటీన్లు ఏర్పాటు చేసుకున్నారు. పట్టణంలోని కరెంట్ ఆఫీస్ , జగదాంబ సెంటర్, పాత బస్టాండ్, గోవింద్ సెంటర్లలో మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేసుకునేందుకు పుష్కలమైన అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం ద్వారా మహిళలకు క్యాంటీన్లు ఏర్పాటు చేస్తే మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధిస్తారు. సుదిమల్ల, చల్లుసముద్రంలలో మీసేవ కేంద్రాలు మంజూరు అయిన కానీ ఇంతవరకు మీసేవ కేంద్రాలను ఏర్పాటు చేయడం లేదు. పరీక్షల ద్వారా మీ సేవ కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉండగా అధికారులు తాత్సారం వహిస్తున్నారు. ప్రతి రెండు నెలలకు రివ్యూ సమావేశం నిర్వహించి బకాయి పై చర్చించాల్సిన జిల్లా అధికారులు ఇంతవరకు రివ్యూ మీటింగ్ నిర్వహించకపోవడం వల్ల బకాయిలు వసూలు కావడం లేదని మహిళా సంఘం సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సేర్పుకు స్త్రీ నిధికి సమన్వయ లోపం ఉందన్న కారణం బలంగా వినిపిస్తుంది. కాగా ఇల్లందు మండల వ్యాప్తంగా కోట్ల రూపాయల్లో ఉన్న స్త్రీనిధి బకాయిపై విచారణ నిర్వహించి నిధులను మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు అందుబాటులోకి తేవాలని మండల స్వయం సహాయక సంఘం వారు కోరుతున్నారు. ఇల్లందు మండల స్త్రీ నిధి వివరాలు ఇల్లందు మండల వ్యాప్తంగా ఉన్న స్త్రీనిధి బకాయి చెల్లింపు పై మండల స్త్రీనిధి అధికారులు వివరణ ఇచ్చారు. వారు ఇచ్చిన సమాచారం మేరకు వివరాలను మీ ముందు ఉంచుతున్నాం. ఎల్లెందు మండల వ్యాప్తంగా మొత్తం 81 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. మొత్తం సభ్యులు 2764 మంది ఉన్నారు. రూ.20,38,96,976 లు రుణ పంపిణీ చేయబడింది. డిమాండ్ రూ.4,75,98,026 లుగా ఉంది.. కలెక్షన్ రూ.1,52,81,022 లు చేయాలి. ఓవర్ డ్యూ రూ.3,23,17,004 లుగా ఉన్నాయి. సుమారుగా రూ.1,70,35,982 లుగా బకాయిలు ఉన్నాయని తెలిపారు. ఇన్ని బకాయిలు పెండింగ్లో ఉన్న జిల్లా అధికారులు మాత్రం సమావేశం నిర్వహించకపోవడం పట్ల విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, పిడి లు సమావేశాలు నిర్వహించి ఆగిన బకాయిలను వసూలు చేసి నూతన ఋణాలను స్వయం సహాయక సంఘాలకు మంజూరు చేయకపోతే ప్రైవేట్ ఫైనాన్స్ వైపు మహిళలు మొగ్గు చూపే ఆస్కారం ఉంది.

## రాష్ట్రవ్యాప్తంగా తమ న్యాయమైన సమస్యలపై కదం తొక్కిన వివోఏలు

### సెర్ప్ ఆఫీసు ముట్టడిని అడ్డుకున్న పోలీసులు అక్రమ అరెస్టులతో పోలీస్ స్టేషన్ కు తరలింపు

తిరుమలాయపాలెం, అక్టోబర్ 16 (ప్రభాత వార్త)

ఏళ్ల తరబడి వివో ఏ లు ప్రభుత్వ ఒప్పంద కార్మికులుగా పనిచేస్తూ ప్రభుత్వం నిర్వహించే ప్రతి పనిలో వివోఏలకు పనులప్పగిస్తూ వెట్టి చాకిరీ చేయిస్తూ కనీస వేతనం ఇవ్వకుండా పని ఒత్తిడి కల్పిస్తూ ఇబ్బందులు గురి చేస్తుందని తమ న్యాయమైన డిమాండ్ల కోసం హైదరాబాద్ సెర్ప్ ఆఫీస్ ముట్టడికి రాష్ట్రవ్యాప్తంగా వివోఏ లు రాష్ట్ర యూనియన్ సంఘం పిలుపుమేరకు ముట్టడికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకొని అక్రమ అరెస్టులు చేశారని వివోఏలు ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాదు



నగరంలోని వందలాదిమంది వివో ఏ లను వివిధ పోలీస్ స్టేషన్లో అక్రమ అరెస్టులు చేసి బంధించారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ మంత్రులు అంతా ఇందిరమ్మ రాజ్యం మహిళల అభివృద్ధికి కృషి చేస్తుందని చెప్పున్నారు కానీ అది ఆచరణ సాధ్యం కావట్లేదని ప్రాధేయ పడుతున్నారు. మహిళా సంఘాలను కోటీశ్వరులు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పున్నారు. కానీ మహిళా సంఘాలను నడిపించే వివోఏ లను మాత్రం పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకాల్లోనూ వివో ఏ లకు ప్రభుత్వ యంత్రాంగం అప్పగిస్తుందని ఎన్నికలు మొదలుకొని పోల్ స్లిప్పులు, ఇంటింటి సర్వే, వయోవృద్ధుల వికలాంగుల సర్వే కిశోర బాలికలు, 18 సంవత్సరాల నిండిన యువతలను గ్రూప్లో చేర్చడం 60 ఏళ్లు నిండిన వయోవృద్ధుల గ్రూపులు, యూరియా కట్టల పంపిణీ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీలకు విద్యార్థులకు యూనిఫామ్ లు, నూతన ఓట్లు నమోదు సర్వే వరి కొనుగోలు కేంద్రాలు మిర్చి కొనుగోలు కేంద్రాలు బ్యాంకు లింకేజీలు ఇప్పించుట తిరిగి చెల్లించుట ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకాలలో వివోఏ లా పాత్ర కీలకం ఇంతటి మహోన్నతమైన వృత్తిని ఎంచుకొని కత్తి మీద స్వాములాగ కంటి మీద నిద్ర లేకుండా గ్రూపులను నడిపిస్తుంటే కనీస వేతనం ప్రభుత్వ అమలు చేయట్లేదని పని ఒత్తిడి తగ్గించాలని చలో హైదరాబాద్ బాట పట్టారు. అయినా అధికారులు వారి సమస్యలను వినకుండా అక్రమ అరెస్టులు చేయడం ప్రభుత్వానికి మంచిది కాదని వివిధ ప్రజా సంఘాలు కోరుతున్నారు.

## గర్భిణీ మహిళలు పోషకాహారం తీసుకోవాలి

### ఐసిడిఎస్ సూపర్వైజర్ జి. కృష్ణకుమారి

కామేపల్లి, అక్టోబర్ 16 (ప్రభాతవార్త :

కామేపల్లి మండలం జాస్తిపల్లి 2 అంగ న్వాడి కేంద్రంలో గర్భిణీలకు శ్రీమంతాల వేడుకను గురువారం నిర్వహించారు.ఐ సిడిఎస్ ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధం గా నిర్వహించారు.ఈ సందర్భంగా పోషకా హారము ప్రాముఖ్యత పై సూపర్వైజర్ కృష్ణకుమారి గర్భిణీలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తల్లులు, గర్భిణీలు, బాలింతలు,అంగన్వాడీ టీచ ర్లు పాల్గొన్నారు.




## డ్యూటీలో ఉన్న కండక్టర్‌కు గుండె పోటు

### - చికిత్స నిమిత్తం భద్రాచలం తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందిన ఆర్టీసీ కండక్టర్ సైదులు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



భద్రాచలం ఆర్టీసీ డిపో నుండి గురువారం ఉదయం 8:30 గంటలకు భద్రాచలం నుండి వెంకటాపురం వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు కండెక్టర్‌కు మార్గం మధ్యలో దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామం సమీపం వద్ద గుండెపోటు వచ్చింది. ఇదీ గమనించిన ప్రయాణికులు, బస్సు డ్రైవర్ అపస్మరక స్థితిలో ఉన్న కండెక్టర్ సైదులును సమీప దుమ్ముగూడెం పీహెచ్సీకి తరలించారు. పీహెచ్సీలో వైద్యుడు డాక్టర్ రుక్మకార్ రెడ్డి కండెక్టర్‌కు సీపీఆర్ నిర్వహించారు. కండెక్టర్‌కి స్పృహ రాకపోవడంతో 108 ద్వారా భద్రాచలం తరలిస్తుండగా మార్గం మధ్యలో కండెక్టర్ సైదులు(50) మృతి చెందాడు. మృతుడు కండెక్టర్ సైదులు ఇటీవల మధిర ఆర్టీసీ డిపో నుండి భద్రాచలం ఆర్టీసీ డిపోకు బదిలీపై వచ్చాడు. ఆర్టీసీ కండెక్టర్ మృతి చెందడంతో భద్రాచలం డిపోకు చెందిన సిబ్బందిలో విషాధఛాయాలు అలుముకున్నాయి.

## శ్రమించిన 108 సిబ్బంది తల్లీ, బిడ్డ క్షేమం

తల్లాడ, అక్టోబర్ 16, ప్రభాతవార్త

తల్లాడ మండలం కుర్నవల్లికు చెందిన ఇనపనూరి రమ్య 108 లో వాహనంలోనే జన్మనిచ్చింది. ఇనపనూరి రమ్య పురిటి నొప్పులతో



బాధపడుతుండగా విషయం తెలుసుకున్న 108 సిబ్బంది నల్లగట్ల రామారావు, ముళ్ళపాటి నరసింహారావులు సమాచారం తెలుసుకుని వారు హుటాహుటీన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అర్ధరాత్రి సమయంలో జిల్లా మేనేజర్ ఆదూరి దుర్గా ప్రసాద్, ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్ పర్యవేక్షణలో సిబ్బంది కుర్నవల్లి నుండి కల్లూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళుతుండగా మార్గమధ్యంలోనే అంబులెన్స్‌లోనే కాన్పు జరగటంతో పాప జన్మించింది. ఉమ్మనీరు తక్కువగా ఉండటంతో డెలివరీ సమయంలో 108 కాల్ సెంటర్‌లో ఉన్న డాక్టర్ల సూచనల మేరకు సిబ్బంది తల్లి బిడ్డను క్షేమంగా కల్లూరు ఆసుపత్రికి తరలించారు.

## రెచ్చిపోతున్న ఇసుక మాఫియా...!

### ఇసుక ట్రాక్టర్ 'ఢీ' వాహనదారుడు మృతి

నెల్లికుదురు,అక్టోబర్ 16,ప్రభాతవార్త

మండలంలోని ఆకేరువాగు పరివాహక ప్రాంతాలైన ముని గలవీడు,బ్రాహ్మణకొత్తపల్లి,మేచరాజుపల్లి,మదనతుర్తి,రామన్నగూడెం,ఎర్రబె ల్లిగూడెం మీదుగా కనీసం రెవిన్యు, మైనింగ్,ఆటీఓ,పోలీసుశాఖల అడ్డుఅదుపు లేకుండా విచ్చల విడిగా,డ్రైవర్ అర్హత ఉందా లేదా అనే భయం లేకుండా ఇసుక రవాణా జరుగుతుందని అయా గ్రామాల ప్రజలు ఆరోపి స్తు; టన్నారు .




## బస్సు కింద కు దూసుకెళ్లిన స్కూటీ త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

నేలకొండపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:




నేలకొండపల్లిలో ప్రమాదవశాత్తు స్కూటీ బస్సు కింద కు దూసుకెళ్లింది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గువ్వలగూడెం గ్రామానికి చెందిన మహేష్ (21) అనే యువకుడు గురువారం స్కూటీ పై నేలకొండపల్లి గ్రామానికి పని నిమిత్తం వచ్చాడు. స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్ నందు తన స్కూటీ పై నుంచి కూసుమంచి వైపు వెళ్లే రోడ్డులో మలుపు తిరుగుతుండగా కోదాడ నుంచి ఖమ్మం వెళ్తున్న ఆర్టీసీ బస్సు అదే సమయంలో మూలమలుపు వద్దకు రాగానే ప్రమాదవశాత్తు బస్సు కింద కు స్కూటీకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదం నుంచి సదరు యువకుడు సురక్షి తంగా బయటపడ్డారు. రెప్పపాటులో పెను ప్రమాదం తప్పింది. దీంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

## చెరువు కుంటలో పడి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

సారపాక, అక్టోబర్ 17, ప్రభాతవార్త:

మండల పరిధిలోని సారపాక మేడే కాలనీకి చెందిన మతిస్థిమితం సరిగ్గా



లేని వ్యక్తి గురువారం ఉదయం చెరువుకుంటలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించి ఎస్సై మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం సారపాక మేడే కాలనీకి చెందిన ధారావత్ నంద నాయక్ (40) అనే వ్యక్తి గత కొంతకాలం నుండి మతిస్థిమితం సరిగా లేక తిరుగుతున్నాడు బుధవారం మధ్యాహ్నం ఇంటి నుండి వెళ్లి రాత్రి సమయంలో మతిస్థిమితం సరిగా లేక ఫిట్స్ కూడా ఉండటం వలన ప్రమాదవశాత్తు తాళ్లగొమ్మూరు గ్రామ శివారు నందు చెరువుకుంటలో పడి చనిపోయాడు అని తెలిపారు. అతని భార్య ధరావత్ లీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

## రిటైర్డ్ వీఆర్ఓ మృతి

తల్లాడ, అక్టోబర్ 16, ప్రభాతవార్త

రెవెన్యూ శాఖలో సుదీర్ఘ కాలం వీఆర్ఓగా సేవలందించిన ప్రగడవరంకు చెందిన నున్నా పుల్లయ్య గురువారం మృతిచెందడంతో గ్రామంలో విషాదం అలుముకుంది. గ్రామంలో ఎంతో సౌమ్యుడిగా పేరున్న పుల్లయ్య మరణంతో గ్రామంలో విషాదం నెలకొంది. పుల్లయ్యకు ఇద్దరు కుమారులు ఉన్నారు.

## అగ్రిమెంట్ లేకుండా మొక్కజొన్న సాగు చేయొద్దు కామేపల్లి ఏవో బి.తారా దేవి

కామేపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త :

ఆడ, మగ రకం సీడ్ మొక్కజొన్న విత్తనాలు సాగు చేసే రైతులు సదరు కంపెనీ నుంచి అగ్రిమెంట్ తీసుకోకుండా సాగు చేయొద్దని మండల వ్యవసాయాధికారి బి.తారా దేవి అన్నారు.గురువారం మండలంలోని పలు గ్రామాల్లోని మొక్కజొన్న సాగును పరిశీలించి మాట్లాడారు.ఈ ఏడాది వర్షాల కారణంగా పత్తి,మిర్చి సాగు ఆశించిన మేర లేకపోవడంతో రైతులు మక్కలపై మొగ్గు చూపుతున్నారు.ఇదే అదునుగా బావించిన కొందరు ఏజెంట్లు తమ విత్తనాలను సాగుచేస్తే అధిక దిగుబడి పెరుగుతుందని ప్రలోభాలకు గురిచేస్తు న్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.కావున రైతులు అప్రమత్తంగా ఉండి కంపెనీతో అగ్రిమెంట్ చేసుకున్న తర్వాతే విత్తనాలు తీసుకోవాలన్నారు.

## మారకద్రవ్యలు - అనర్థలపై అవగాహన

**- చైతన్యం వార్ అన్ డ్రగ్స్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అవగాహన**




**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**
జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం దుమ్ముగూడెం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "చైతన్యం వార్ అన్ డ్రగ్స్" కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యలు, వాటి అనార్థలపై పాఠశాల విద్యార్థులకు దుమ్ముగూడెం పోలీసులు అవగాహన కార్యక్రమం చేపట్టారు. గురువారం మండల పరిధిలోని అర్లగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు సీఐ వెంకటప్పయ్య ఆధ్వర్యంలో ఎస్ఐ గణేష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గణేష్ విద్యార్థులతో మాట్లాడుతూ.. మాదకద్రవ్యల వాడకం వలన ఆరోగ్య సమస్యలు, కుటుంబాలు చిన్నబిన్నం అవడం, చట్ట పరమైన పరిమాణమలు ఎదురుకోవడం, యువత భవిష్యత్ నషనం అవుతుందని, మాదకద్రవ్యలకు వ్యతిరేకంగా ప్రతి విద్యార్థి కృషి చేయాలని ఆయన తెలిపారు. మాదకద్రవ్యల నిర్మూలన కోసం విద్యా సంస్థల్లో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్‌లో కూడా కొనసాగిస్తామని, ఏమైన మాదకద్రవ్యల అక్రమ వ్యాపారం, వాడకం గురించి సమాచారం తెలిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ 100కు తెలియజేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏబిఆర్ యూత్ ఆధ్వర్యంలో మేక సృజనకు ఘన సన్మానం



**బూర్గంపహాడ్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:**
బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని పాండ వుల బస్తీ కి చెందిన క్రీడాకారిణి మేక సృజన ను అంబేద్కర్ (ఏబిఆర్) యూ త్ ఆధ్వర్యం లో ఘనంగా సన్మానించి సత్కరిం చారు. గురువారం రాత్రి పాండవుల బస్తీలో జరిగిన సన్మా న కార్యక్రమంలో మేక సృజనను ఏబిఆర్ యూత్ పెద్దలు శాలువాతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి మితా యిలు పంచిపెట్టారు. ఈ సందర్భం గా ఏబిఆర్ యూత్ పెద్దలు మాట్లాడుతూ మేక సృజన అం డర్ 19 ఫుట్ బాల్ రాష్ట్ర మహి ళా జట్టు కు ఎంపిక కావటం చాలా సంతోషకర మని వారు అన్నారు. ఫుట్ బాల్ క్రీడల్లో మరిం తగా రాణిం చి జాతీయ జట్టు లో సైతం చోటు సంపాదిం చుకోవాలని ఆకాం క్షి ంచారు. సృజ నాకు అంతా మేలే జరగాలని, చదువులో మం చి జరగా లని, ఉన్నతమైన స్థానాలను అధిరో హించాల ని వారు కోరారు. గ్రామానికి, తల్లిదం డ్రులకు, గురువులకు మంచి పేరును తెచ్చి పెట్టాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఏబీఆర్ యూత్ పెద్దలు సీనియర్ జర్న లిస్టు తోకల మోహన్ రావు, యూత్ పెద్దలు కేసుపాక పుల్లయ్య, తోకల రవి ప్రసాద్, సిపి ఎం మండల నాయకులు రాయల వెంకటేశ్వ ర్లు, యూత్ నాయకులు, సభ్యులు కేసుపాక రాజేష్, అల వాల దుర్గాప్రసాద్,నందిపాటి వెం కటేశ్వర్లు, కేసుపాక రఘురామ్, తోకల సారయ్య,దుర్గాప్రసాద్, తోకల పవన్, గోడ్ల వెంకటే శ్వర్లు, ఇనపనూరి వెంకటేశ్వర్లు, మాగంటి కార్తీక్, ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## అంతిమ దశలో మావోయిజం..

**- వరుస లొంగుబాట్లు**

**- నేడు జగ్ధల్ పూర్ భారీ సభ**

**- హజరుకానున్న ముఖ్యమంత్రి విష్ణదేవ్ సాయి**

**- ఆశన్నతో పాటు మరికొందరు అగ్రనేతలు**

**- 170 మందికి పైగా లొంగుబాటుకు కార్యచరణ**

**- రెండురోజుల్లో 258 లొంగుబాటు : అమిత్ షా ట్వట్**

**- నేడు ఉత్తర్ బస్తర్ అబుజ్ మఢ్ నక్సల్స్ రహిత ప్రాంతం : సిజి సిఎం విష్ణదేవ్ సాయి**



**చర్ల, అక్టోబర్ 16, ( ప్రభాతవార్త ):**
ఐదు దశాబ్ధాల పాటు దేశ వ్యాప్తంగా మావోయిస్టులకు పట్టున్న ప్రాంతాలతో పాటు దండకారణ్యాన్ని అక్కడ ప్రభుత్వం తో పాటు సమానంగా సామాంతర పాలన నడిపిన నక్సల్స్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఆపరేషన్ కాగార్ తో కాకావికలం అవుతుంది.ఆయుధాలు విడి జనజీవ స్రవంతిలో కలవాలి లేదంటే మావోయిస్టుల అంతం తప్పదని కేంద్ర హోంశాఖ మంత్రి పలుమార్లు ప్రకటించారు.2026 మార్చి 31 కల్లా మావోయిస్టు రహిత భారత్ ను చూస్తారని డెడ్ లైన్ విధించి సంచలనం కలిగించారు.అనుకున్న గడువుకల్లా మావోల ఏరివేత సాద్యమా అని అనేక అనేక చర్చలు జరిగిన సందర్భాలు ఉన్నాయి.తాజా సంఘటనలు నేటి పరిస్థితులను నిషితంగా పరిశీలిస్తే మావోయిజం అంతిమ దశకు చేరిందా అన్న సందేశాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి..వరసు లొంగుబాట్లు ఎన్ కౌంటర్లు మావోయిస్టు పార్టీని కోలుకోని దెబ్బతీసింది.మరణమే తప్ప శరణం ఉండదని భావించిన కొందరు కేంద్ర కమిటీ సభ్యులు రాష్ట్ర కమిటీ సభ్యులు ఏరియా కమిటీ సభ్యులు లొంగుబాటు సిద్దం అయ్యారు.కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ తోపాటు 60 మంది వివిధ కేడర్లకు చెందిన మావోలు గడ్చిరోలి మహరాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో లొంగిపోయిన రెండురోజుకు మరో 170 మంది మావోయిస్టులు చత్తీస్‌గఢ్ ప్రభుత్వం ముందు లొంగుబాటు సిద్ధం అయ్యారు.

### నేడు జగ్ధల్ పూర్ సభ

మావోయిస్టు అగ్రనేత సెంట్రల్ కమిటీ మెంబర్ తక్కెళ్లపల్లి వాసుదేవరావుతోపాటు సౌత్ బస్తర్ డివిజన్ కమిటీ సభ్యులు రాజమన్ రనిత రాజ సలాంతో పాటు మరికొందరు డివిజన్ కమిటీ సభ్యులు లొంగిపోయేందుకు బీజాపూర్ చేరుకున్నారు.వారిని ప్రత్యేక వాహనాల్లో జగ్ధల్ పూర్ తరలిస్తున్నారు.ముఖ్యమంత్రి విష్ణదేవ్ సాయి హోం మంత్రి విజయ్ శర్మలు ఈ సభకు హాజరుకానున్నారు.

**- నక్సల్స్ రహిత ప్రాంతం అబూజ్ మఢ్**

**- చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణదేవ్ సాయి**



నక్సల్స్ రహిత భారత్ కు కృషిచేసిన హోం మంత్రి అమిత్ షా ముఖ్యమంత్రి విష్ణదేవ్ దన్యవాదాలు తెలిపారు.ఉత్తర్ బస్తర్ అబూజ్ మఢ్ అటవి ప్రాంతం నేడు నక్సల్స్ రహిత ప్రాంతంగా మారిందని బస్తర్ లో శాంతి మరియు అభివృద్దికి నాంది పలికిందని అన్నారు. గడిచిన రెండురోజుల్లో 258 మంది లొంగిపొయారని ప్రస్తుతం మావోయిజం ముగింపు అంచున ఉందన్నారు. గత 22 నెలల్లో సిజీ లో 477 మృతిచెందగా 2.110 మంది లొంగిపొయారని 1785 మందిని అరెస్టు చేసామని ఈ ఘనాంకాలు చత్తీస్‌గఢ్ లో నక్సల్స్ రహితం చేయాలని మా అంచంచల సంకల్పానికి నిదర్శనం అన్నారు.మార్చి 31 నక్సల్స్ రహితం చేయాలనే మా లక్షాణిని నేడు దగ్గరగా ఉన్నామని అన్నారు.మావోల అనివేతకు బస్తర్ ప్రాంత అభివృద్ధి కి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని మా భద్రతా బలగాలు చేపట్టిన సైనిక చర్య విజయం సాధించిందని అన్నారు.

**- రెండురోజుల్లో 258 మంది లొంగుబాటు : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా**

చత్తీస్‌గఢ్ రెండురోజుల్లో 258 మంది మావోయిస్టులు లొంగిపొయినట్లు అమిత్ షా ఎక్స్ వేదిక గా ట్వట్ చేసారు.ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిపొవాలన్నారు.




## వైయస్సార్ నగర్‌లో ఆర్చి నిర్మాణానికి శంకుస్థాపన

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త:**



భద్రాచలం పట్టణంలోని వైయస్సార్ నగర్ లో నూతనంగా నిర్మించ తలపెట్టిన స్వాగత ద్వారం (ఆర్చి) నిర్మాణానికి గురువారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. వైయస్సార్ నగర్ వాసులు ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వైయస్సార్ నగర్ అభివృద్ధిలో భాగంగా స్థానికుల సహాయ సహకారాలతో స్వాగత ద్వారం ఏర్పాటు చేసుకుంటున్నట్లు వైయస్సార్ నగర్ అభివృద్ధి కమిటీ తెలిపింది. ఇప్పటికే సిసి కెమెరాలను సైతం ఏర్పాటు చేసినట్లు వారు వెల్లడించారు. వైయస్సార్ నగర్ ను అన్ని హంగులతో తీర్చిదిద్దాలనే లక్ష ్యంగా పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**- మంచి నడవడికతో ఉన్నత చదువులు చదవాలి**

**- ఎస్సై మేడా ప్రసాద్, ప్రిన్సిపాల్ చిన్న**

**బూర్గంపహాడ్ ,అక్టోబర్ 17, ప్రభాతవార్త:**
యువత నాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మంచి నడవడికతో ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఎస్ఐ మేడాప్రసాద్ ప్రిన్సిపల్ చిన్న అన్నారు.బూర్గంపహడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డ్రగ్స్ అవగాహన సదస్సును ప్రిన్సిపాల్ చిన్నా అధ్యక్షతన గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బూర్గంపహాడ్ ఎస్సై మేడ ప్రసాద్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ యువత మంచి నడవడికతో మెలగాలి అని, హానికర పదార్థాలకు దూరంగా ఉండాలి అని, మంచి చదువుతో పాటు మంచి అలవాట్లతో మెలగాలి అని మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తూ జిల్లా పోలీసు శాఖ తరఫున నిత్యం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ చిన్నా మాట్లాడుతూ యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలు లాంటి చెడు వ్యసనాలకు బానిసలై తమ అమూల్య జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష ్య సాధన దిశగా అడుగులు వేయాలని అన్నారు. మత్తు పదార్థాలైన గంజాయి,డ్రగ్స్ వంటివి తీసుకుంటే ఆరోగ్యంపై పడే హానికర ప్రభావాలతో పాటు ఆర్థిక నష్టాలు,సమాజంలో గుర్తింపు గౌరవం ఉండదని సూచించారు, ఈ డ్రగ్స్ నిర్మూలన కొరకు జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని అన్నారు. అనంతరం అదనపు ఎస్సై నాగ భిక్ష మాట్లాడుతూ విద్యార్థి ఇంటర్ మీడియట్ దశ చాలా గొప్పది అని ఈ సమయంలో విద్యార్థులు తీసుకునే నిర్ణయాలు బట్టే వారి జీవితం ముడిపడి ఉంటుందని అన్నారు .విద్యార్థులు ఈ దశలో మంచి నడవడికతో చదువుతూ మంచి పేరు ప్రఖ్యాతలు అందుకోవాలని కోరారు.మత్తు పదార్థాలకు గంజాయికి దూరంగా ఉంటూ భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు సిహెచ్ నాగేశ్వరావు, ఎన్ఎస్ఎస్ పివో జి. శ్రీనివాస్ అధ్యాపక బృందం, కానిస్టేబుల్, పిచ్చయ్య, రాము పాల్గొన్నారు.



## కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలి..

**- గురుకుల విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యం**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

పాల్వంచ టౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:



పాఠశాల ఆవరణలో ఖాళీగా ఉన్న భూమిని సద్వినియోగం చేసుకుని కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని, జిల్లాలో గిరిజన విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక వసతుల అభివృద్ధి ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. గురువారం పాల్వంచలోని కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల (బాలుర) ను సందర్శించిన ఆయన, పాఠశాల విద్యా కార్యక్రమాలు, వసతుల పరిస్థితి, విద్యార్థుల సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సదరు పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్‌కుమార్ నుండి విద్యార్థుల హాజరు, వసతి గృహాలు, భోజనశాల, క్రీడా వసతులు, అవసరమైన మౌలిక సదుపాయాలపై సమగ్ర వివరాలు తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు స్వయంగా మొక్కలు నాటి, వాటిని పరిరక్షించడం ద్వారా పర్యావరణ స్ఫూర్తిని పెంపొందించుకోవాలని సూచించారు. కిచెన్ గార్డెన్ ద్వారా పాఠశాల భోజనశాలకు తాజా కూరగాయలు లభిస్తాయని చెప్పారు. పాఠశాల పరిసర భద్రత దృష్ట్యా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు. అదేవిధంగా పాఠశాల మైదానాన్ని ఆటల కోసం అభివృద్ధి చేయాలని, విద్యార్థుల క్రీడా ప్రతిభను వెలికితీసే దిశగా తగిన సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్శన సందర్భంగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ తరఫున విద్యార్థులకు టేబుల్ టెన్నిస్ టేబుల్, ఆట సామాగ్రి, క్రీడా పరికరాలను అందజేశారు. అనంతరం కలెక్టర్ స్వయంగా టేబుల్ టెన్నిస్ ఆడి విద్యార్థులను ఉత్సాహపరిచారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... గిరిజన గురుకుల విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు క్రీడలు, సంస్కృతిక కార్యక్రమాలు, పర్యావరణ అవగాహన వంటి అంశాల్లో కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలి. పాఠశాలలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి కేంద్రాలుగా మారాలి" అని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న గురుకుల విద్యా విధానం గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల విద్యార్థుల భవిష్యత్తును మారుస్తోందని, జిల్లా యంత్రాంగం విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన ప్రతి సదుపాయం కల్పించేందుకు కట్టుబడి ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం-భద్రాద్రి రీజినల్ కోఆర్డినేటర్ అరుణ కుమారి, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు, అధికారులు తదితరులు

## సింగరేణి మనుగడ కోసం కొత్త బొగ్గు బ్లాకులు రావాలి

**- కార్మికవర్గ పోరాటాలకు సిద్ధం కావాలి...**

**- ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు**

రుద్రంపూర్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:



సింగరేణి కార్మికుల సమస్యల పై మడమ తిప్పేదిలేదని, బొగ్గు బ్లాకుల ప్రవేటి కారణను అడ్డుకుంటామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. వీ కే సీ ఎం, పీవీకే 5 గనుల్లో పర్యటించి గేట్ మీటింగ్ నిర్వహించారు అనంతరం సమస్యల పరిష్కారం కొరకు ఏరియా జి ఎం షాలెం రాజు తో సమావేశం. గురువారం ఉదయం ఆయన ఏరియాలోని వీ కే సీ ఎం, పీవీకే 5 గనుల్లో విస్తృతంగా పర్యటించి అనంతరం కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు ను కార్మికులు, అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... సింగరేణి కార్మిక సమస్యల పట్ల మడమ తిప్పకుండా పోరాడుతామని సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సింగరేణి లో ప్రైవేటీకరణను అడ్డుకుంటామని తేల్చిచెప్పారు. సింగరేణి మనుగడ కాపాడాలి అంటే కొత్త బొగ్గు బ్లాకులు రావాలి అని అన్నారు. అదేవిధంగా సొంత ఇంటి పథకం అమలు చేయాలని కార్మికులకు ఇన్కమ్ టాక్స్ రద్దు కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద ఉద్యమాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. స్ట్రక్చర్ కమిటీ సమావేశం లో ఒప్పుకున్న డిమాండ్ లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఏఐటీయూసీ నాయకత్వంలో అనేక పోరాటాలు చేసి అనేక హక్కులు సాధించుకున్నారని నేడు ప్రైవేటీకరణ వల్ల ఆ హక్కులు ఒక్కొక్కటిగా కోల్పోయే పరిస్థితి వస్తుందని సింగరేణిలో ప్రైవేటీకరణ అయితే పెర్మనెంట్ ఉద్యోగుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఏఐటీయూసీ నాయకులు శేషగిరి రావు, విఠల్ రావు, రాజ్ బహద్దూర్ గౌర్, యూనియన్ కొమురయ్య లు దశాబ్దాల కిందటే చేసిన పోరాటాల ఫలితంగా దీపావళి బోనస్, లాభాల వాటా, పెన్షన్ స్కీమ్ లు సాధించుకున్న విషయాన్ని గుర్తుచేశారు. మెడికల్ ఇన్వాలిడేషన్ నిలుపుదల సరైనదికాదని వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి కార్మికుల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ విధానాల పట్ల ఆకర్షితులైన పలువురు కార్మికులు ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో యూనియన్ లో చేరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్,ఏరియా బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జీ వీరాస్వామి, ఆఫీస్ బ్యారర్స్ సందబోయిన శ్రీనివాస్ ,ఎస్ నాగేశ్వరరావు, హీరాలాల్, పిట్ కార్యదర్శులు హుమాయూన్,మధుకృష్ణ,కమల్,ఏం ఆర్ కే ప్రసాద్,సురేందర్, సీనియర్ నాయకులు వాసిరెడ్డి మురళి,బండారి మల్లయ్య,మండల రాజేశ్వరరావు, కుర్రు రమేష్,బనోత్ రమేష్,సాయిపవన్,బండివెంకటరమణ, కుమారకృష్ణ,క్రాంతి, కుమార్,మహిళా కార్మికులు, తదితరులు పాల్గొన్నారు .

## ప్రగతిశీల భావజాలం కలిగిన వ్యక్తి ఏసీపీ సబ్బతి విష్ణుమూర్తి..

**- ఎమ్మెల్యే కూనంనేని, మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు చంద్రావతి నివాళి**

జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 16:



మండల పరిధిలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన ఏసీపీ సబ్బతి విష్ణుమూర్తి కొద్ది రోజుల క్రితం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఆయన దశదిన కార్యక్రమం గురువారం స్వగృహంలో జరిగింది. ఆయన చిత్రపటానికి కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ విద్యార్థి దశలో ఏఐఎస్ఎఫ్ లో క్రియాశీలకంగా పాల్గొని విద్యార్థి ఉద్యమాలకు నాయకత్వం వహించిన ధైర్యశాలి అని అన్నారు. విష్ణుమూర్తి మరణం బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు. పోలీసు వృత్తిలో కష్టాలు ఎప్పుడు ఎదురైనా నవ్వుతూ ధైర్యంగా ముందుకు సాగిన వ్యక్తి విష్ణుమూర్తి అని అన్నారు. పేద ప్రజల పట్ల తన వంతు సహాయ సహకారాలు అందించిన గొప్ప ఉదార స్వభావి విష్ణుమూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, ఎల్లంకి మధు, చాంద్ పాషా, వెంకటేశ్వర్లు, పొన్నెకంటి వెంకటేశ్వర్లు, వలమల్ల సామేలు, ముత్యాలు, గుడిమెట్ల సీతయ్య, గుండెపిన్ని మధు, కొండ వీరయ్య తదితరులు పాల్గొన్నారు. వీరితోపాటు వైరా నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు డాక్టర్ బానోతు చంద్రావతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, నున్న రంగారావు, ఎల్లంకి చిన్న నాగేశ్వరరావు, కొండెం జోగారావు, వేల్పుల నరసింహారావు, ఉసికెల నరసింహారావు, మాజీ ఎంపీటీసీలు దుద్దుకూరు మధుసూదన్ రావు, పొన్నెకంటి సతీష్ కుమార్, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఎల్లంకి సత్యనారాయణ, లకావత్ గిరిబాబు, పోలుదాసు కృష్ణమూర్తి, మద్దిశెట్టి ప్రకాష్, మాజీ ఎంపీపీ మూడు చిట్టిబాబు, దుద్దుకూరు నాగేశ్వరరావు, సొసైటీ ఛైర్మన్ కొమ్మినేని పాండురంగారావు, సొసైటీ డైరెక్టర్ చావలమడుగు రామ్మూర్తి ప్రముఖులు విష్ణుమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.





చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ఫలించిన కూనంనేని కృషి

**- జిల్లా కోర్టు భవన సముదాయాల నిర్మాణానికి అనుమతులు మంజూరు**

**- 10 ఎకరాల్లో నిర్మాణం కానున్న ఆధునిక కోర్టు భవనాలు**

కొత్తగూడెం, అక్టోబర్ 16 ప్రభాతవార్త:



జిల్లా కోర్టు నూతన భవనసముదాయాల నిర్మాణానికి అనుమతులు మంజూరయ్యాయి. ప్రస్తుతం ఉన్న కోర్టు భవనాలు శిథిలావస్థకు చేరడం, అసౌకర్యంగా ఉండటంతో స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆధునిక నూతన నిర్మాణాలకు చేసిన కృషి ఫలించింది. టెన్ ప్లస్ టూ జిల్లా కోర్టు భవనాలు, పోక్సో అండ్ ఫ్యామిలీ కోర్టులతో సహా నిర్మాణాలు చేపట్టేందుకు ఆర్ అండ్ బి, రాష్ట్ర ఆర్కిటెక్ట్ వింగ్ నుంచి సత్వరమే చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ భవనాలను పట్టణ పరిధిలోని కొత్తగూడెమే ప్యూన్ బస్తీ ఏరియా సర్వే నెంబరు 143లోని 10 ఎకరాల స్థలంలో నిర్మించనున్నారు. గౌరవ తెలంగాణ హై కోర్ట్ ఆదేశాల మేరకు, పూర్తిస్థాయి ప్రాజెక్టు రిపోర్టు సిద్ధం చేయడం, సాయిల్ టెస్టు, లేఅవుట్ ప్రణాళిక, నిర్మాణ రూపకల్పన సిద్ధం చేయడానికి కన్సల్టెంట్లు నియామకానికి ఆర్ అండ్ బి శాఖా ఇప్పటికే టెండర్లు ప్రకటించింది. ఈ టెండర్ ప్రక్రియను కొత్తగూడెం ఆర్ అండ్ బి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ చేపట్టనున్నారు. త్వరలో టెండర్ల ప్రక్రియ పూర్తిచేసికొని నిర్మాణాలు చేపట్టనున్నారు. కోర్టు భవన సముదాయాలు పూర్తయితే జిల్లా న్యాయవ్యవస్థకు ఆధునిక మౌలిక సదుపాయాలు సమకూరనున్నాయి. నూతన భవన నిర్మాణాలకు, స్థల సేకరణకు కృషిచేసి ఎమ్మెల్యే కూనంనేనికి న్యాయవాదులు, జిల్లా ప్రజలు, వివిధ వర్గాల ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## జూలూరుపాడు ఉన్నత పాఠశాలకు వంటపాత్రలు వితరణ

జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 16:



దసరా సెలవుల సమయంలో జూలూరుపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన తయారీ వంటపాత్రలు చోరీకి గురయ్యాయి. దీంతో మధ్యాహ్న భోజన కార్మికులు వంట తయారీకి ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న ప్యూర్ ఫౌండేషన్ సంస్థ, ఇడుపుల రాజు సహకారంతో పాఠశాలకు రూ 8,000లు విలువైన వంటపాత్రలను గురువారం వితరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన వంట తయారీకి అవసరమైన వంట పాత్రలను వితరణ చేయడం సంతోషంగా ఉందని, ప్యూర్ ఫౌండేషన్ సంస్థకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ తిరుపతిరావు, ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ మురళి, ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు, నిమ్మగడ్డ ఉమ, సూరపనేని శాంతకుమారి, నంద్రు గురుమూర్తి, రామనాథన్, అరుణకుమారి, ఉమామహేశ్వరి, బానోత్ సునీత, లలిత, సర్దార్ వల్లభాయ్ పటేల్, జీవీఆర్ ప్రసాద్‌రావు, నాగరమేష్, ఉదయ్‌సేతు, ఉపేంద్రమ్మ ఉన్నారు.

## బీసీ రిజర్వేషన్ల బిల్లుకు మోకాలడ్డుతున్న మోడీ

**- చట్టసభలు, తెలంగాణ ప్రజలు ఆమోదిస్తే కేంద్రానికి అభ్యంతరమేంటి**

**- 42శాతం రిజర్వేషన్లపై రాజకీయం చేయొద్దు**

**- 18న జరిగే బంద్‌కు సంపూర్ణంగా బలపరుస్తున్నాం**




పాల్వంచ టౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో బీసిలకు 42శాతం రిజర్వేషన్ల అమలును కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మోకాలడ్డుతోందని, రిజర్వేషన్ల అంశంపై కేంద్రం రాజకీయాలు చేయడం సరైంది కాదని, ఇలాంటి చర్యలు బీసిల పట్ల కేంద్రానికున్న వ్యతిరేక వైఖరి బహిర్గతమవుతోందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు అన్నారు. స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్లో గురువారం ప్రజాసంఘాల నాయకులతో 18న జరిగే బంద్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఉభయ సభలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించి గవర్నరుకు ఆమోదానికి పంపారని, ఈ బిల్లును ఆమోదించి ఆర్డినెన్సు ఇవ్వకుండా మోడీ ప్రభుత్వం తొక్కి పట్టిందని ఆరోపించారు. చట్టసభలు, అన్నివర్గాల ప్రజలు కూడా విస్తృతంగా మద్దతు తెలిపారని, ఇంత స్పష్టమైన ప్రజాభిప్రాయాన్ని కేంద్రం పట్టించుకోకపోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన విమర్శించారు. బీసీ వర్గాలకు న్యాయం చేయడంలో మోడీ ప్రభుత్వం వెనుకడుగు వేస్తోందని, బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోందని అన్నారు. బీసీల అభ్యున్నతి దేశ ప్రగతికి కీలకమని ఆయన స్పష్టం చేశారు. 42 శాతం రిజర్వేషన్ల అంశంపై రాజకీయ లాభనష్టాల కోసం ఆటలు ఆడకూడదని హెచ్చరించారు. రిజర్వేషన్ల బిల్లునుచట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీల హక్కులను కాపాడే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని, బీసీల హక్కుల కోసం సిపిఐ మరింత బలమైన ఉద్యమాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలను రాజకీయంగా విభజించే కుట్రలను తిప్పికొడతామని హెచ్చరించారు. బిసి జేఏసీ తలపెట్టిన అక్టోబర్ 18 రాష్ట్రవ్యాప్త బంద్‌ను సిపిఐ సంపూర్ణంగా బలపరుస్తుందని ప్రకటించారు. బందులో అన్ని ప్రజాసంఘాలు, కార్మిక, రైతు, విద్యార్థి సంఘాలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, జిల్లా సమితి సభ్యులు గుండాల నాగరాజు, వీ పద్మజ, డి సుధాకర్, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, వరక అజిత్, అన్నారపు వెంకటేశ్వర్లు నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకట్రావు, శనగారపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, వల్లపు యాకయ్య, జకరయ్య, సంజీవరావు, చెన్నయ్య, కొంగర అప్పారావు, బీవీ సత్యనారాయణ, ఇరుకు రామారావు, ఆదినారాయణ, కరీం, పత్తి వేంకటేశ్వర్లు, కోమటి శ్రీనివాసరావు, మురళి నాయక్, గౌస్, టైలర్ బాబు, వెంకన్న, అల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు...

**- డ్రగ్స్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి**



పాల్వంచ క్రైమ్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

యువత, ప్రజలు మత్తు పదార్థాలకు బానిసలూ కావొద్దని, మత్తు పదార్థాలు పూర్తిగా నియంత్రణకు అందరూ సహకరించాలని పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ వెల్లడించారు. పాల్వంచలోని కేటీపీఎస్ ఏ్రోడ్‌ఓ్రశ కర్మాగారం వద్ద గురువారం జిల్లా ఎస్పీ ఆదేశానుసారం "చైతన్యం డ్రగ్స్‌పై యుద్ధం" కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.... మత్తుపదార్థాలను అలవాటైన వారి జీవితాలు నాశనం అయిపోతాయని దీనిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, గంజాయి ఇతర మత్తు పదార్థాల సరఫరా ఇటీవల కాలంలో బాగా పేచ్చి మీరు పోతుందని ప్రతి గ్రామానికి కూడా ఇది పాకి యువత దీనిపై మొగ్గుచూపి వారి జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని దీన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని ఈ మహమ్మారిని తరిమికొట్టేందుకు అందరూ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ ఎస్ఐ సుమన్ జీవన్, కేటీపీఎస్ డీఈ మంగీలాల్, ఎస్పీఎఫ్ ఇన్స్ పెక్టర్లు పీరా, కిరణ్ లు ఎస్సైలు శ్రీనివాస్, సీతరామయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాంబాబు మృతి పట్ల సంతాపం తెలిపిన కొత్వాల



పాల్వంచ క్రైమ్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

పాల్వంచ సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు ఏర్పుల సావిత్రమ్మ కుమారుడు ఏర్పుల రాంబాబు అనారోగ్యంతో మృతి చెందాడు. పాల్వంచ పట్టణ పరిధి ఘట్టాయిగూడెం లోని రాంబాబు నివాసంలో ఆయన మృతదేహానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులర్పించారు. తల్లి సావిత్రమ్మతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం సానుభూతి తెలిపారు. ఆయన వెంట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,పట్టా వీరకుమార్, గుర్రం వెంకటరత్నం,రేగులగడ్డ రాము,కాంపాటి దుర్గాప్రసాద్,పట్టా పవన్,గద్దు వంశీ,గడ్డం చందు తదితరులు పాల్గొన్నారు. మండలం పరిధిలోని దంతెలబోరా ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ నాయకులు కోలేటి రాంబాబు కుమార్తె దశదినకర్మల సందర్భంగా కొత్వాల పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం సానుభూతి తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్,బానోత్ బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు. పాత పాల్వంచ తూర్పు బజారులో సుంకర కళావతి దశదిన కర్మల్లో కొత్వాల పాల్గొని ఆమె కుమారుడు సుంకర శ్రీనివాస్ రావు తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం సానుభూతి తెలిపారు. రిటైర్డ్ ఏడీఈ వెంకటేశ్వరరావు,లోగాని సురేష్, లోగాని రామారావు,లోగాని శ్రీనివాసరావు,లోగాని వెంకట సత్యనారాయణ,లోగాని రామకృష్ణ,లోగాని మురళి,సుంకర వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## చైతన్యంమాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు..

**- ములకలపల్లి ఎస్సై మధుప్రసాద్**




ములకలపల్లి అక్టోబరు 16 ప్రభాతవార్త :

సమాజంలో మాదకద్రవ్యాల (డ్రగ్స్) వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "చైతన్యం మాదకద్రవ్యాలపై యుద్ధం" కార్యక్రమంలో భాగంగా, ములకలపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్సై మధుప్రసాద్ మాట్లాడుతూ... మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే శారీరక, మానసిక, మరియు ఆర్థిక నష్టాలను వివరించారు. ముఖ్యంగా యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోకుండా, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల విక్రయం, వినియోగం చట్టరీత్యా తీవ్రమైన నేరమని, వీటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విద్యార్థులు తమ దృష్టిని పూర్తిగా చదువు, క్రీడలు వంటి నిర్మాణాత్మక అంశాలపై కేంద్రీకరించాలని కోరారు. మాదకద్రవ్యాలకు సంబంధించి ఎటువంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ, విద్యార్థులు చట్టానికి సహకరించి, "మాదకద్రవ్య రహిత సమాజం" నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పార్థివదేహానికి నివాళులర్పించిన తాటి

ములకలపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త :



ములకలపల్లి మండలం తిమ్మంపేట గ్రామంలో ములకలపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు క్రాంతి సోదరుడు పోతుగంటి సిద్దయ్య స్వర్గస్తులయ్యారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మాజీ ట్రైకర్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు ఆయన నివాసానికి వెళ్లిదివంగత సిద్దయ్య పార్థివదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, నరటి ప్రసాద్, కొయ్యల అచ్యుత్ రావు, మాజీ సర్పంచ్ బైటి రాజేష్ పోతుగంటి లక్ష్మణ్ ఊకే రవి సుబ్రహ్మణ్యం, శీను , నరటి రమేష్ మడకం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కూనంనేని సమక్షంలో 60కుటుంబాలు సిపిఐలో చేరిక

**- సింగభూపాలెం గ్రామీణులకు సిపిఐ అండగా ఉంటుంది**

**- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం, అక్టోబర్ 16 ప్రభాతవార్త:



సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సమక్షంలో సుజాతనగర్ మండలం, సింగభూపాలెం గ్రామానికి చెందిన 60 కుటుంబాల వారు గురువారం సిపిఐలో చేరారు. నల్లవెల్లి ఏసురత్నం, ఫీట్ల ఇమ్మానియేలు, గోరంట్ల వేణు, తంబళ్ళ సన్నీ, కల్లో దేవిడ్ రాజు, మైపా రాజు, దారా దేవదానం, శెట్టి అరుణ భీమాల వసంత, పురేటి సామేలు తదితరుల నాయకత్వంలో సిపిఐలో చేరారు. వీరికి ఎర్ర కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పోరాటాలు, ఉద్యమాల ఫలితంగా వందేళ్లుగా ప్రజలు సిపిఐని ఆదరిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేగా గడిచిన ఇరవై నెలల కాలంలో గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించి ప్రాధాన్యతా క్రమంలో నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నామన్నారు. గ్రామీణ రహదారులు, విద్యుత్ సౌకర్యం, ఇతర మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా అనునిత్యం శ్రమిస్తున్నాని స్పష్టం చేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి ఎదురులేదని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా, అందుబాటులో ఉంటారన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐకి ఘన విజయాన్ని అందించడం ద్వారా సమస్యల పరిష్కారానికి బాటలు వేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా దస్రు, కంచర్ల జమలయ్య, మండల కార్యదర్శి కొమారి హన్మంతరావు, నాయకులు జక్కుల రాములు, పొదిల శ్రీనివాస్, ఎండి యూసుఫ్, మూడ్ గణేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ బిల్లు రాలేదని మంత్రి పొంగులేటికి మొరపెట్టుకున్న వికలాంగుడు

## - అధికారుల నిర్లక్ష్యంపై లబ్ధిదారుల ఆవేదన

**ముదిగొండ, ప్రభాతవార్త అక్టోబర్ 16:**

ఇందిరమ్మ హౌసింగ్ పథకంలో భాగంగా ఇల్లు నిర్మాణంలో ఉన్నా బిల్లు రాకపోవడంతో ముదిగొండ మండలం బాణాపురం గ్రామానికి చెందిన వికలాంగుడు తోట దాసు ఆవేదన చెందుతున్నారు. "నాకన్నా వెనుక ఇండ్లు మొదలుపెట్టిన వారికి బిల్లులు వచ్చాయి. నాకు మాత్రం రాలేదు. నేను వికలాంగుడిని. ఇద్దరు అబ్బాయిలు, భార్య ఉన్నారు. కుటుంబ పోషణ భారంగా ఉన్నప్పటికీ అప్పు తెచ్చి ఇల్లు నిర్మాణం మొదలుపెట్టాను. కానీ ఇప్పటి వరకూ బిల్లు రాలేదు," అంటూ తోట దాసు ఆవేదన వ్యక్తం చేశారు. తన సమస్యను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఫోన్ ద్వారా వివరించగా, "ఈ శనివారం ఖమ్మం వస్తున్నాను. నువ్వు రా, మాట్లాడుకుందాం" అని మంత్రి హామీ ఇచ్చినట్టు సమాచారం. ఇక మరోవైపు, అధికారుల నిరక్ష ్యం వల్లే ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. ఫోటో అప్‌లోడ్ చేసిన 15 రోజుల్లో బిల్లు



రావాల్సిన నిబంధన ఉన్నప్పటికీ, కొన్ని నెలలైనా బిల్లులు పడకపోవడం తీవ్ర అసంతృప్తికి కారణమైంది. లబ్ధిదారులు అధికారులు అడిగినపుడు, "ఎప్పుడొచ్చేది మాకు తెలియదు" అనే బాధ్యతారహిత సమాధానాలు ఇస్తున్నారని వాపోతున్నారు. దీంతో లబ్ధిదారులు గందరగోళానికి గురవుతుండగా, ప్రభుత్వం తక్షణం స్పందించి సమస్య పరిష్కరించాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.

# ఏఐసీసీ పిలుపుమేరకు ఓటు చోరీపై అవగాహన ర్యాలీ

**బోనకల్, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో ఓటు చోరీపై బోనకల్ మండల పరిధిలోగల అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఓటుసో రీ పై భారీ ర్యాలీ నిర్వహించారు మండల కేంద్రంలో మానవహారం నిర్వహించి ప్రజలకు ఓటు చోరీపై అవగాహన కల్పించారు ఓటు చోరీపై సంతకాల సేకరణ చేపట్టారు ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు, పిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మండల బీసీ సెల్ అధ్యక్షులు కందుల పాపారావు, క్లస్టర్



ఇంచార్జు ఎర్రం శెట్టి సుబ్బారావు, పిల్లలమర్రి నాగేశ్వరావు, గూడా నరసయ్య శాస్త్రీ బోనకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు తోటపల్లి స్వామి, బీపీ నాయక్, గాంధీ పదం కన్వీనర్ పాసంగల కోటేశ్వరావు, కాంగ్రెస్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ ముఖ్య నాయకులు అన్ని గ్రామాల సేల్స్ నాయకులు కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాలపై పోలీసుల ప్రత్యేక నిఘా

## - అక్రమ రవాణాలు చేపడితే సహించేది లేదు

## - అక్రమార్కులకు సీఐ మురళి స్ట్రాంగ్ వార్నింగ్

**ముదిగొండ ప్రభాతవార్త:**

ముదిగొండ మండల పరిధిలోని ఇసుక రీచ్‌ల వద్ద పోలీసు నిఘా ముమ్మరంగా కొనసాగుతోంది. అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ముదిగొండ సీఐ ఓ. మురళి హెచ్చరించారు . ప్రత్యేకంగా పెద్ద మండవ, గంధసిరి, మల్కాపురం ఎక్స్ రోడ్డు ప్రాంతాల్లో



పోలీసులు నిరంతరం నిఘా నిర్వహిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. అక్రమ రవాణాకు పాల్పడే వారిని ఏమాత్రం సహించబోమని, చట్టపరమైన చర్యలతో పాటు వాహనాల సీజ్‌చేయడం వంటి చర్యలు తీసుకుంటామని సీఐ స్పష్టం చేశారు. ఇసుక రవాణాలో నిబంధనలు పాటించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరికతో పోలీసులు అక్రమార్కులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజా హితాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

# రహదారి మరమత్తులు వెంటనే చేయాలి

## - ఆర్ అండ్ బి రోడ్డుపై బీజేపీ నాయకుల నిరసన కార్యక్రమం

**మధిర అక్టోబర్ 16 ప్రభాతవార్త :**

మధిర పట్టణంలో ప్రమాదాలకు నిలయంగా మారిన ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంటలను తక్షణమే పూడ్చాలని డిమాండ్ చేస్తూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గురువారం రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంటలను పూడ్చక పోవడం వలన వాహనాల రాకపోకల సందర్భంగా అనేక మంది ప్రమాదాలకు గురై తీవ్ర గాయాల పాలైన సంఘటనలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారిపై డివైడర్ల సమీపంలో ఏర్పడిన గుంటలలో నీరు నిలిచి ఉండడం వలన గుంటలు ఉన్న విషయాన్ని వాహనదారులు గుర్తించలేని పరిస్థితులు నెలకొంటున్నాయని అన్నారు. తక్షణమే ఆర్ అండ్



బి అధికార యంత్రాంగం స్పందించి ప్యాచ్ వర్క్ చేపట్టాలని అలాగే వర్షపు నీరు రోడ్డుపై నిలిచి ఉండకుండా చర్యలు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివరాజు సుమంత్ , జిల్లా కార్యదర్శులు రామిశెట్టి నాగేశ్వరరావు, కుంచం కృష్ణారావు, జిల్లా నాయకులు, చిలువేరు సాంబశివరావు, కౌన్సిల్ మెంబర్ పాపట్ల రమేష్, చిట్యాల శేషు కుమార్, పగడాల నాగేంద్రబాబు, టౌన్ ప్రధాన కార్యదర్శి బియ్యవరపు రామకృష్ణ, టౌన్ ఉపాధ్యక్షుడు మాదిరాజు సాయి రామ్, ప్రభుదాస్, పాల్గొన్నారు.

# ముదిగొండలో మండల స్థాయి క్రీడలు

**ముదిగొండ ప్రభాతవార్త :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో ముదిగొండ మండల స్థాయి క్రీడలు ఈనెల 17 మరియు 18 తేదీలలో నిర్వహించబడనున్నాయి. ఈ పోటీలు స్థానిక సెంటాన్స్ హై స్కూల్ లో జరగనున్నాయి. యు14 మరియు యు17 విభాగాలలో బాల బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలు నిర్వహించబడతాయి. అక్టోబర్ 17న బాలికల పోటీలు, అక్టోబర్ 18న బాలుర పోటీలు నిర్వహించనున్నారు. అన్ని టీములు ఉదయం 9 గంటలకు వేదిక వద్ద రిపోర్ట్ చేయాల్సిందిగా నిర్వాహకులు కోరారు. ఈ క్రీడా పోటీలకు కన్వీనర్‌గా ఇ. వెంకటరామిరెడ్డి (హెచ్‌ఎం), ఆర్గనైజింగ్ సెక్రటరీగా వి. శ్రీనివాస్ (పి.డి.) వ్యవహరించనున్నారు. అలాగే ముదిగొండ మండల గేమ్స్ చైర్మన్‌గా రమణయ్య (ఎం.ఈ.ఓ) బాధ్యతలు నిర్వర్తించనున్నారు. ఈ క్రీడా పోటీల ద్వారా విద్యార్థుల మేధా, మానసిక వికాసంతో పాటు శారీరక దృఢత్వం పెంపొందుతుందని నిర్వాహకులు తెలిపారు.

# రేపు మధిరకు ఏఐసీసీ అబ్జర్వర్ రాక

**మధిర అక్టోబర్ 16 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని ఎంపిక ప్రక్రియ కు సంబంధించి ఏఐసీసీ పరిశీలకుడు మహేంద్ర న్ శుక్రవారం మధిరకు రానున్నారు. పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మధిర ఏ బ్లాక్ పరిధిలోని మధిర ఎరుపాలెం బోనకల్ మండలాలకు చెందిన నాయకులతో ఆయన సమావేశం అవుతారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని నియామకానికి సంబంధించి ఆయన అభిప్రాయ సేకరణ చేయనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పరిశీలకుని తోపాటు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ సమావేశానికి హాజరుకానున్నారు.




# ముగిసిన మధిర మండల స్థాయి పాఠశాలల క్రీడలు...

**మధిర అక్టోబర్ 16 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని మడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో రెండు రోజులపాటు నిర్వహించిన మండల స్థాయి పాఠశాల క్రీడోత్సవాలు ఘనంగా ముగిశాయి. వివిధ పాఠశాల నుంచి విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. ప్రధానంగా కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగింది. అనంతరం బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ బహుమతి కార్యక్రమాలు ముఖ్య అతిథి మండల విద్యాశాఖ అధికారి వై. ప్రభాకర్ జడ్.పి.హెచ్.ఎస్ మడుపల్లి పాఠశాల హెచ్‌ఎం తోట నరసింహారావు ,శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ డైరెక్టర్ అంజన్ బాబు , ఎస్జిఎఫ్ ఖమ్మం జిల్లా జాయింట్ సెక్రెటరీ పిడి చిన్ని గారు, మోజస్ చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రాధానోత్సవం నిర్వహించారు.

## - విజేతలు వీరే:

### కబడ్డీ బాలికల విభాగంలో

సీనియర్ గర్ల్స్ అండర్ 17లో శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ మధిర(ప్రథమ) జడ్.పి.హెచ్.ఎస్ మధిర ( హరిజనవాడ) ద్వితీజూనియర్ గర్ల్స్ అండర్ 14 : శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్(ప్రథమ) జడ్పీహెచ్ఎస్ మడుపల్లి(ద్వితీయ) బహుమతులు సాధించారు.

### ఖో ఖో విభాగంలో

సీనియర్ గర్ల్స్ అండర్ 17ప్రభుత్వ హైస్కూల్ సిరిపురం(విజేత) జడ్.పి.హెచ్.ఎస్ మడుపల్లి(రన్నర్)జూనియర్ గర్ల్స్ అండర్ 14 విభాగంలోహైస్కూల్ సిరిపురం(విన్నర్)జడ్.పి.హెచ్.ఎస్ మాటూరు(రన్నర్ ). ..సీనియర్ బాయ్స్ వాలీబాల్ ..సీనియర్ బాయ్స్ అండర్ 17 విభాగంలోవిన్నర్స్ గా జడ్.పి.హెచ్.ఎస్ మర్లపాడురన్నర్ గా జ్యోతిబాపూలే బిసి వెల్ఫేర్ గురుకుల పాఠశాలకృష్ణాపురం నిలిచాయి.

జూనియర్ బాయ్స్ అండర్ 14 విభాగంలో జడ్.పి.హెచ్.ఎస్ దెందుకూరు ప్రథమ స్థానాన్ని శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ మధిర ద్వితీయ స్థానాన్ని, సీనియర్ గర్ల్స్ అండర్ 17 జడ్.పి.హెచ్.ఎస్ దెందుకూరు ప్రథమ స్థానాన్ని జడ్పీహెచ్ఎస మర్లపాడు ద్వితీయ స్థానాన్ని సాధించాయి.

# రక్తదాన శిబిరంను విజయవంతం చేయండి..

## - ఎస్సై పొదిలి వెంకన్న



**బోనకల్, ప్రభాతవార్త :**

పోలీస్ అమర వీరులు దినోత్సవం సందర్భంగా బోనకల్ పోలీస్ వారి సహకారం తో ఆశ్రయసేవా సొసైటీ ఆధ్వర్యం తలసేమియా వ్యాధి తో బాధపడుతున్న చిన్నారుల కొరకు శనివారం నాడు. కటకం శ్రీనివాసరావు కాంప్లెక్స్ నందు ఎంపీడీఓ ఆఫీస్ దగ్గర ఖమ్మం రోడ్ బోనకల్ నందు.. ఏర్పాటు చేస్తున్న రక్త దాన శిబిరం ను విజయవంతం చేయగలరని స్థానిక ఎస్సై పొదిలి వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తలసేమియా వ్యాధి తో బాధపడుతున్న చిన్నారుల కు ప్రతి 15రోజులకు ఒక సారి రక్త మార్పిడి చేయాల్సి వస్తుంది, అలా మార్పిడి చేయలేని పక్షం లో చిన్నారులు చనిపోయే ప్రమాదం ఉన్నది, కాబట్టి ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథం తో రక్త దానం చేసి చిన్నారులకు జీవితాన్ని ప్రసాదించాలని. మండలం లోని అన్ని గ్రామాల యువత, పాల్గొని రక్త దానం చేసి ఈ కార్యక్రమం ను విజయవంతం చేయగలరని ఆయన కోరారు. .

# అతడే ఒక సైన్యం..

**- సేవా తత్పరుడు ఈ సురేశుడు...**

**- గుడిపాడును దత్తత తీసుకున్న నల్లా...**

**- వెంకటేశ్వర స్వామి ఆలయానికి పూర్వవైభవం...**

**- రూ.2 కోట్ల సొంత ఖర్చులతో అభివృద్ధికి నాంది...**

**- మాతృభూమిపై మక్కువతో సేవ కార్యక్రమాలు...**

**- తల్లిగా భావించి శ్యామల గోపాలన్ పేరున సేవ కార్యక్రమాలు**

**- నల్లా సురేష్ రెడ్డికి ప్రముఖుల ప్రసంశలు...**


కొత్తగూడెం, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

కాకతీయుల కాలం నాటి చరిత్ర మరుగున పడుతోంది... దశాబ్దాల కాలం నాటి దేవాలయం శిథిలమైపోయింది... చరిత్ర ఆనవాళ్లు కూడా కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంది... ఇదంతా ప్రభుత్వానికి అధికారులకు స్థానిక నాయకులకు తెలుసు... కానీ చరిత్రను బ్రతికించుకుందాం. ముందు తరాల వారికి చరిత్ర ఆనవాళ్ళని మిగిల్చుకుందాం అనే ఆలోచన రాలేదు... శిథిలమైపోయిన ఆలయాన్ని పునర్ నిర్మిద్దామని పూనుకోలేదు... గ్రామస్తులంతా ఆలయ పునర్ నిర్మాణంపై అధికారులకు విన్నవించిన ఎవరూ పట్టించుకోలేదు... అయితే ఎవరో వచ్చి ఏదో చేస్తారు మనకెందుకులే అని ఆలోచించకుండా... అతడే ఒక సైన్యం లా ముందుకొచ్చి... ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా... ఓ అడుగు ముందుకేసి... చరిత్ర ఆనవాళ్లను బ్రతికించాలని పూనుకున్నారు... ఆయనే శ్యామల గోపాలన్ ఫౌండేషన్ అధినేత నల్ల సురేష్ రెడ్డి... గుడిపాడు గ్రామాన్ని దత్తత తీసుకున్నట్లు... ఆ గ్రామ రూపురేఖలని మార్చేశారు... అచ్చం శ్రీమంతుడు సినిమాలో జరిగినట్లే ఇక్కడ కూడా జరిగిందని చెప్పక తప్పదు... తన సొంతంగా రూ . 2 కోట్లతో ఆలయ అభివృద్ధి చేసారు. మాజీ అమెరికా ఉపాధ్యక్షురాలు కమల హారిస్ తల్లి డాక్టర్ శ్యామల గోపాలన్ హారిస్ స్మారకార్ధంగా ఆమెనే తన తల్లిగా భావించి నల్లా సురేష్ రెడ్డి పలు సేవ కార్యక్రమాలు చేస్తున్నారు. వారిపై ఉన్న మమకారం తో ఈ ఫౌండేషన్ ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.

**- కాకతీయ యుగ ఆలయ పునరుద్ధరణకు నల్లా సురేశ్ రెడ్డి నాంది**



నాడు (పాత గుడి)




నేడు (గుడి పూర్వ వైభవం...)




SHYAMALA GOPALAN®
EDUCATIONAL FOUNDATION

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండెల్లో చరిత్ర మళ్లీ రాతిలో చెక్కబడుతోంది. శతాబ్దాల క్రితం కూలిపోయిన, మరుగునపడ్డ, దెబ్బతిన్న 13వ శతాబ్దపు ఆలయ అవశేషాలు ఇప్పుడు స్మృతి, భక్తి, సాంస్కృతిక గౌరవాల ప్రతీకగా మళ్లీ పునర్జన్మ పొందుతున్నాయి. ఈ విశేషమైన కార్యక్రమం వెనుక నిలబడి ఉన్నారు దాత, పారిశ్రామికవేత్త నల్లా సురేష్ రెడ్డి. ఆయన దృష్టి దీక్ష వల్ల పాల్వంచలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం మళ్లీ పునరుజ్జీవనం పొందుతోంది. భక్తి, శిల్పకళ, కళలకు పునాదిగా నిలిచింది. కానీ ఢిల్లీ సుల్తానుల దండయాత్రలలో అనేక ఆలయాల మాదిరిగా ఇది కూడా ధ్వంసమైంది. విరిగిపోయిన విగ్రహాలు, మట్టిలో పూడిపోయిన శిల్పాలు, మోనమైపోయిన గర్భగృహం మాత్రమే మిగిలాయి. శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ అధ్వర్యంలో శ్రీ సురేశ్ రెడ్డి చైర్మన్ గా ఈ ఆలయం మళ్లీ పునరుద్ధరించబడుతోంది. కేవలం ఆరాధన స్థలంగా కాకుండా వారసత్వం, గౌరవానికి జీవంతమైన చిహ్నంగా ఈ పునర్నిర్మాణం, భారతీయ మూలాల నుండి అమెరికా శిఖరాల వరకు ప్రేరణనిచ్చిన భారత సంతతి శాస్త్రవేత్త, మానవ హక్కుల పోరాట యోధురాలు, మరియు మాజీ అమెరికా ఉపాధ్యక్షురాలు కమల హారిస్ తల్లి డాక్టర్ శ్యామల గోపాలన్ హారిస్ స్మారకార్థం జరుపబడుతోంది. డాక్టర్ శ్యామల గోపాలన్ ఒక ప్రతిభావంతమైన బయోమెడికల్ శాస్త్రవేత్త మాత్రమే కాదు, సమాన హక్కుల కోసం పోరాడిన స్పూర్తిదాయక వ్యక్తిత్వం. తమిళనాడులో విద్యనభ్యసించి, అమెరికాలో శాస్త్రసాధన చేసిన ఆమె జీవితం, విజ్ఞానానికి, సేవాస్పూర్తికి ప్రతీకగా నిలిచింది. డాక్టర్ ప్రతిష్టించిన మహనీయురాలు, ఆమె వారసత్వం అత్యంత శ్యామల గోపాలన్ భారతీయ విలువలను ప్రపంచ వేదికపై పవిత్రమైన రీతిలో నిలవాలి. శాశ్వత భక్తి, గర్వాన్ని వ్యక్తపరిచే కట్టడంలో" అని నల్ల సురేశ్ రెడ్డి స్థానికులతో అన్నారు. కాకతీయ వారసత్వం పునఃసృష్టి" పునర్నిర్మాణంలో కాకతీయ శిల్పకళకు న్యాయం చేయడం, నిపుణులను నియమించి, గోపురాలు, శిలామండపాలు, ప్రధాన లక్ష     ్యం. అందుకే స్థానిక శిల్పులు, ఆలయ నిర్మాణ పురాణ శిల్పాలు అన్నీ పాత వైభవంతోనే మంచుతున్నారు. ప్రతీ రాయి అమర్చడం ఒక పవిత్ర క్రతువులా, ప్రతీ శిల్పం చెక్కడం ఒక చారిత్రక జ్ఞాపకాన్ని తిరిగి పుట్టించడం జరుగుతోంది. ఇది కేవలం ఆలయ నిర్మాణం మాత్రమే కాదు. సమాజ అభివృద్ధిని కలుపుకుంటూ, మహిళా సాధికారత, విద్యా సహాయం, ఆరోగ్య చైతన్యం వంటి కార్యక్రమాలను శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ భాగస్వామ్యం చేస్తోంది. భక్తి, సేవ కలిసే కేంద్రంగా ఈ ఆలయాన్ని తీర్చిదిద్దుతున్నారు.. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునరుద్ధరణ అనేది మన సాంస్కృతిక జ్ఞాపకశక్తి, నాగరికత సహనశక్తి, ఆధ్యాత్మిక ప్రతిఘటనకు ప్రతీక. ఏ జయాపజయాలైనా, ఏ శతాబ్దాల నిశ్శబ్దమైనా, మన గుర్తింపు మళ్లీ వెలుగులోకి వస్తుందని ఇది మనకు గుర్తు చేస్తుంది. పునరుద్ధరించిన గోపురాలు, శిలామండపాలు కేవలం భక్తి ప్రదేశాలే కాదు ఇవి తెలుగువారి గర్వ చిహ్నాలు, ఖండాంతరాలు కలిపిన ఒక మహిళా వారసత్వానికి సజీవ



నల్లా సురేష్ రెడ్డి



శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

స్మారకాలు.

**- సేవా తత్పరుడు ఈ సురేశుడికి ప్రముఖుల అభినందనలు...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ చైర్మన్ నల్లా సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో గుడిపాడు గ్రామంలో శ్రీ మోక్ష వెంకటేశ్వర స్వామి ఆలయంను ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్



రెడ్డి, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ యూఎస్ఏ అధ్యక్షులు మోహిందర్ సింగ్ గిల్జియన్ సందర్శించారు. గుడిపాడు గ్రామంలో శ్రీ మోక్ష వెంకటేశ్వర స్వామి కాకతీయ కాలంనాటి అతి పురాతనమైన ఆలయ పునర్నిర్మాణం ఆలయని సందర్శించే సానుకూలమైన చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆదివాసి గూడెంలో పునర్నిర్మాణం ప్రతిష్ట ఆలయాన్ని





అద్భుతంగా నిర్మించి అదృష్టం పుణ్య కార్యక్రమం చేపట్టిన సురేష్ రెడ్డి కి అభినందనలు తెలియజేశారు.

**- సురేష్ రెడ్డి ప్రేమ అభిమానానికి అవధుల్లేవు**

మానవుడు ఒక వ్యక్తిని ప్రేమిస్తే ఎలా ఉంటదో నిదర్శనం మన సురేష్ రెడ్డి అనడంలో అతిశయోక్తి ఏమి లేదు ఎందుకంటే అమెరికాలో జరిగిన గత ఎన్నికల్లో అధ్యక్షుడు గా పోటీ చేసిన ట్రంప్ కి దీటుగా నిలబడిన వీరనారిమని మన భారతదేశ మూలాలు కలిగిన హిల్లరీ హారీష్ ఆమె తల్లితండ్రులను ఎంతగా ప్రేమిస్తుందో అదే విధంగా సురేష్ రెడ్డి తన సొంత తల్లిదండ్రుల తో సమానంగా భావించి చిల్లరి హారీష్ తల్లిదండ్రుల పేరు మీద ఒక ఫౌండేషన్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేయడం ఆయనకున్న ప్రేమ అభిమానాల కు నిదర్శనం. హిల్లరీ హారీష్ తల్లిదండ్రులైన శ్యామల,గోపాలన్ పేరుమీద ఫౌండేషన్ స్థాపించి హిల్లరీ హారీష్ కుటుంబం మీద తనకున్న ప్రత్యేక అభిమానాన్ని చాటుకున్నారు.

**- ఆపదలో ఉన్నవారికి సాయం...**

ఆపదలో ఉన్నాము.. మాకు సాయం చేయండి అంటూ తన ఇంటి తలుపు తట్టే వారికి కచ్చితంగా సహాయం చేసే గుణం నల్లా సురేష్ రెడ్డిది. తన మన అనే బేధం లేకుండా అందరిని కలుపుకుపోయే వ్యక్తిత్వం... గుడిపాడు ఆలయ నిర్మాణానికి ఇప్పటి వరకు తన సొంత ఖర్చులు అక్షరాలా రూ.2 కోట్లు ఖర్చుచేశారు. దానగుణం ఎక్కువ ఉన్న సురేష్ రెడ్డి ని అందరు తమ కుటుంబ సభ్యుడిగానే భావిస్తున్నారు. ముమ్ముందు పేద ప్రజలకు ఒక వరంలాగ దొరికినట్టు ప్రజలు చర్చించు కుంటున్నారు. ఇటువంటి



## జిల్లాలో తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ స్థలం సేకరణపై అధికారులతో చర్చించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 16(ప్రభాతవార్త):**



జిల్లాలో తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి స్థల అప్పగింత చర్యలు వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్, తెలంగాణ దేవాదాయ శాఖ స్థపతి ఎన్. వాళ్ళినాయగం, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఖమ్మం అర్బన్ మండలంలోని అల్లీపురం వద్ద 20 ఎకరాల స్థలం గుర్తించి, తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి కేటాయించినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణం, విడిది, అన్ని వసతులకు అనువుగా స్థల సేకరణ చేశామన్నారు. వేద పాఠశాల, కళ్యాణ మండపం, కళాక్షేత్రం, భజన మండపం తదితర అన్ని సౌకర్యాల కల్పనకు ఆగమ శాస్త్ర ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి ప్రముఖుల సందర్శనకు విడిది, హెలీప్యాడ్ సౌకర్యాల కల్పనకు ప్రణాళిక చేయాలన్నారు. తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంతో జిల్లా ఆధ్యాత్మిక శోభతో పాటు పర్యాటకంగా, ఉపాధి పరంగా అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష లో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, దేవాదాయ శాఖ సహాయ కమీషనర్ ఎం. వీరస్వామి, డిఇ రమేష్ బాబు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్, రాష్ట్ర డైరెక్టర్,డి యం అండ్ హెచ్ఓ

**ఖమ్మం వైద్య విభాగం, అక్టోబర్ 16(ప్రభాతవార్త):**



గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (జి.జి.హెచ్) నుఅదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఐ.ఏ.ఎస్, అదనపు రాష్ట్ర డైరెక్టర్ డా. శశిశ్రీ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి గురువారం ఆరోగ్య మహిళా కార్యక్రమంను వేరు వేరుగా సందర్శించారు. మహిళలకు అందుతున్న వైద్య సేవలు, వైద్య పరీక్షలు, వైద్య చికిత్సలను పర్యవేక్షణ చేశారు. ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని రాష్ట్ర అదనపు డైరెక్టర్ డా. శశిశ్రీ సందర్శించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద జరుగుతున్న స్క్రీనింగ్ కార్యకలాపాలను డా. శశిశ్రీ తో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. బి. కళావతి బాయి, ప్రోగ్రాం ఆఫీసర్ డా. రామారావు సమీక్షి ంచారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం అమలు, మహిళలకు అందజేస్తున్న స్క్రీనింగ్ మరియు నిర్ధారణ సేవల విధానాన్ని వివరంగా సమీక్షి ంచారు. వైద్య సిబ్బంది సేవల వివరాలు, సిబ్బంది నైపుణ్యాలు , సేవల నాణ్యత, కార్యక్రమం అమలులో పాటించాల్సిన మార్గదర్శకాలపై సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్య రక్షణ మరియు వ్యాధుల ప్రాథమిక నిర్ధారణలో మరింత సమర్థతతో ముందుకు సాగాలని డా. శశిశ్రీ తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) డా. శ్రీజ, ఐ.ఏ.ఎస్. ఆరోగ్య మహిళా ఆరోగ్య శిబిరాన్ని సందర్శించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి ఆరోగ్య మహిళా క్లినిక్‌లకు రిఫర్ చేయబడిన రోగులకు సక్రమమైన నిర్ధారణ సేవలు అందించేందుకు ప్రతి మంగళవారం మరియు గురువారం రోజుల్లో రేడియాలజిస్ట్ సేవలను ఏర్పాటు చేశారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా స్త్రీలకు అనేక వ్యాధులకు పరీక్షలు, చికిత్సలతో పాటు వ్యాధులపట్ల అవగాహనా కల్పించి మహిళల ఆరోగ్యం పట్ల వున్న అపోహలను, అనుమానాలను దూరం చేస్తున్నారని జిల్లా అదనపు కలెక్టర్ డా.శ్రీజ, ( లోకల్ బాడీస్ ) ఐ.ఏ.ఎస్. తెలిపారు. వారితో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. బి. కళావతి వున్నారు.

## పటాకుల వల్ల కలిగిన కంటి గాయాలకు ఉచిత శస్త్రచికిత్స

- 15 సంవత్సరాలలోపు పిల్లలకే అవకాశం
- అక్టోబర్ 16 నుండి 24వ తేదీ వరకు సేవా కార్యక్రమం
- వాసన్ ఐ కేర్ వైద్యులు ఎస్‌విఎం శివరాం, కిషన్ అజ్మీరా, సృజన్ సీపా

**ఖమ్మం వైద్య విభాగం, అక్టోబర్ 16(ప్రభాతవార్త):**




అక్టోబర్ 21 దీపావళి పండుగ సందర్భంగా మనం కాల్చే పటాకుల వల్ల కలిగే కంటి గాయాలకు వాసన్ ఐ కేర్ ఆసుపత్రిలో ఉచితం కన్సల్టేషన్, శస్త్రచికిత్సలు నిర్వహించబడునని వైద్యులు ఎస్‌విఎం శివరాం, కిషన్ అజ్మీరా, సృజన్ సీపా తెలిపారు. గురువారం సాయంత్రం ఖమ్మంలోని వాసన్ ఐ కేర్ ఆసుపత్రిలో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ..15 ఏండ్ల లోపు పిల్లలకే ఈ అవకాశమందని తెలిపారు. ఈ సేవా కార్యక్రమం ఈ నెల 15 నుండి 24వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. ఈ సేవలు వాసన్ ఐ కేర్ అన్ని బ్రాంచీలలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. రోగుల నుండి ఫార్మసీ, అనస్థీషియా, ఆప్టికల్ సేవలకి కేవలం ఖర్చు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. మిగతా వైద్య సేవలన్నీ ఉచితమేనన్నారు. తమ ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ, ఈహెచ్ఎస్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. దీపావళి సందర్భంగా కంటి గాయాలు నివారించడానికి పలు సూచనలు చేశారు. పటాకులు వెలిగించే సమయంలో రక్షణ కళ్లజోడులు (సేఫ్టీ గాగుల్స్) ధరించాలని, కనీసం 56 మీటర్ల దూరం పాటించాలని సూచించారు. పటాకులు వెలిగించే సమయంలో చేతిలో పట్టుకొని కాకుండా దీర్ఘ దూపదండంతో (అగరబత్తి) వెలిగించాలని, పటాకులు తాకిన తరువాత చేతులు కడుక్కోకుండా కళ్లను తాకవద్దని సూచించారు. గాయం అయితే కళ్లను రుద్దవద్దు, కడగవద్దు, ఒత్తిడి చేయవద్దన్నారు. కంటిలో ఏదైనా వస్తువు ఇరుక్కుపోయినా తీయవద్దని, వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. అత్యవసర సహాయానికి టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ 1800 571 2222 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. దీపావళి రోజున కూడా అత్యవసర కంటి సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. భారతదేశంలో అగ్రగామిగా వాసన్ ఐ కేర్ కంటి ఆసుపత్రి ఆధునిక సాంకేతికతతో, అనుభవజ్ఞులైన నేత్ర వైద్యుల బృందంతో, ఉత్తమ కంటి చికిత్సలను అందిస్తోందన్నారు. సమాజానికి కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, నిరోధక సంరక్షణను ప్రోత్సహించడం, ప్రతి పండుగను సురక్షి తంగా జరుపుకోవడాన్ని ప్రేరేపించడం తమ లక్ష్యమన్నారు. ఈ దీపావళి మన కళ్లలో వెలుగులు నింపే పండుగ కావాలని, గాయాలు కాదు... ప్రతి చిన్నారి కళ్లలో వెలుగులు మెరుస్తూ ఉండేలా పండుగ జరుపుకుందామని అభిలాష వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మేనేజర్ బాల మణికంఠ, పాల్గొన్నారు.

## తెలుగు వెలుగు సాహితీ వేదిక అవార్డు అందుకున్న షేక్ మాయ మస్తాన్

**ఖమ్మం కల్చరల్ అక్టోబర్ 16 ప్రభాతవార్త:**



ఖమ్మంవాసి బొక్కలగడ్డ ప్రాంతానికి చెందిన షేక్ మాయ మస్తాన్ మండలి వెంకట కృష్ణారావు శతజయంతి. 2025 2026 అంతర్జాతీయ తెలుగు భాషా సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు హైదరాబాద్ శ్రీ త్యాగరాయ కళావేదిక లో గురువారం జరిగాయి . ఖమ్మం జిల్లా వారికి మ్యాజిక్ కళా రంగంలో విశిష్టమైన కృషి చేసినందుకు తెలుగు వెలుగు సాహితీ వేదిక అవార్డు అందుకున్నరు . ఈ అవార్డును తెలుగు వెలుగు సాహితీ వేదిక చైర్మన్ పోలోజు రాజకుమార్ చార్యులు , తెలంగాణ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళా భరణం కృష్ణ మోహన్ రావు , ప్రముఖ జ్యోతిష్య నిపుణులు దైవజ్ఞ శర్మ గురువు , తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ చారి లు అందించారు . ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మస్తాన్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి మ్యాజిక్ రంగంలో మ్యాజిక్ ని కష్టపడి నేర్చుకున్నానని , వారిది వీధి గారడి చేసుకునే కుటుంబంలో నుంచి వచ్చానని , నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి మ్యాజిక్ ఐటమ్స్ నేర్చుకొని మ్యాజిక్ రంగంలో అందరూ మెచ్చుకునే విధంగా ఖమ్మం జిల్లా చుట్టుపక్కల ప్రోగ్రామ్స్ చేస్తున్నని అన్నారు . తన ప్రతిభను చూసి పెద్దలు మహానంది అవార్డును ఇచ్చారని తెలిపారు . మరికొన్ని మ్యాజిక్ సామాన్లు కొనుక్కొని ఇంకా చాలా ప్రోగ్రాలు చెయ్యడానికి ఆర్థిక సహాయం కింద ప్రభుత్వం లోన్స్ ఇప్పించాలని కోరారు .

## ఖమ్మంలో స్వీట్స్ షాపులపై ఆహార శాఖ దళాల తనిఖీలు

- అస్వచ్ఛత, లైసెన్స్ లోపాలు బహిర్గతం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త అక్టోబర్ 16:**



ఖమ్మం నగరంలో ఈరోజు ఆహార భద్రతా శాఖ అధికారులు "స్వీట్స్ డ్రైవ్"లో భాగంగా విస్తృత తనిఖీలు చేపట్టారు. పండుగ సీజన్ సందర్భంగా ప్రజలకు అందుతున్న స్వీట్లు పరిశుభ్రంగా, నాణ్యంగా ఉన్నాయా అన్న దానిపై ప్రత్యేక దృష్టి సారించిన అధికారులు హరి స్వీట్స్, రవి స్వీట్స్, స్వీట్ మాజిక్ వంటి ప్రసిద్ధ స్వీట్స్ దుకాణాలను ఆకస్మికంగా పరిశీలించారు. తనిఖీల్లో పలు తీవ్రమైన లోపాలు బయటపడ్డాయి. కొందరు వ్యాపారులు తమ దుకాణాల్లో ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లు ప్రదర్శించకపోవడం గమనించబడింది. వంటశాలలు అస్వచ్ఛంగా ఉండటమే కాకుండా నేలపై ప్యాచ్‌లు, గోడలపై ధూళి, కిటికీలు, వెంటిలేటర్లు కాలుష్యంతో కప్పబడి ఉండటం వంటి పరిస్థితులు కనిపించాయి. తయారీ విభాగంలో పరిశుభ్రత ప్రమాణాలు పాటించకపోవడం, కార్మికులు మాస్కులు, గ్లోవ్స్ లేకుండా స్వీట్లు తయారు చేయడం వంటి అంశాలు గుర్తించారు. అలాగే పెస్ట్ కంట్రోల్ రికార్డులు లేవని, ప్రాంగణంలో కీటకాలు తిరుగుతున్నాయని అధికారులు గుర్తించారు. దుకాణదారులు మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు చూపించకపోవడం కూడా గమనార్హం. లేబుల్ లోపాలు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో రూ. 2,000 విలువైన గడువు ముగిసిన స్వీట్లు ధ్వంసం చేయబడ్డాయి. సంబంధిత దుకాణ యజమానులకు మెరుగుదల నోటీసులు జారీ చేసి, ఆహార నమూనాలను సేకరించి పరీక్షల కోసం ప్రయోగశాలకు పంపించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజలు పండుగ సీజన్‌లో ఎక్కువగా స్వీట్లు కొనుగోలు చేసే నేపథ్యంలో వ్యాపారులు తప్పనిసరిగా పరిశుభ్రతను పాటించాలని, ఆహార భద్రతా చట్టాల ప్రకారం నాణ్యత ప్రమాణాలను పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, వ్యాపారులకు ఎఫ్ఎస్ఎస్ఏఐ మార్గదర్శకాలపై అవగాహన కల్పిస్తూ, పరిశుభ్రత, నాణ్యత, నిర్వహణలో నిరక్ష్యం వహించవద్దని సూచించారు. ప్రజలకు సురక్షి తమైన, నాణ్యమైన ఆహారం అందించడమే తమ లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలో ఇలాంటి తనిఖీలు భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగుతాయని ఆహార భద్రతా శాఖ అధికారులు తెలిపారు.

## కలెక్టర్‌ను కలిసిన ఎంపీ రఘురాంరెడ్డి

**ఖమ్మం అక్టోబర్ 16, ప్రభాతవార్త:** ఖమ్మం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో గురువారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని కలిసి జిల్లాలో చేపట్టే పలు అభివృద్ధి పనుల ప్రతిపాదనలు అందజేసి, యం.పి. నిధుల పనుల పురోగతి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి.



## అక్రమ ఇసుక రవాణా గుట్టు రట్టు

**- నకిలీ వే బిల్లుల దందా**

**- హైదరాబాద్ కేంద్రంగా నకిలీ వే బిల్లుల తయారీ**

**- ఆరుగురి అరెస్టు, పరారీలో ముగ్గురు**

**- నకిలీ దందాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు**

**- ఎస్డిపిఓ రవీందర్ రెడ్డి**

**అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్ 16:**

నకిలీ వే బిల్లులతో మణుగూరు మండలం రామానుజవరం ఇసుక ర్యాంపు నుండి ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న లారీని వాహన తనిఖీల్లో అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి ఈ నెల 8వ తారీఖు పట్టుకోగా పూర్తి ఆధారాలు సేకరించిన అనంతరం గురువారం డి ఎస్ పి రవీందర్ రెడ్డి అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో విలేఖరుల సమావేశం నిర్వహించి వివరాలు తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 8వ తారీఖున జగ్గారం క్రాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీ లో భాగంగా టి ఎస్ 30 టి ఎ 6498 అనే నెంబర్ గల లారీ ఇసుక లోడ్ తో రాగా దానిని తనిఖీ చేసిన సందర్భంలో డ్రైవర్ నాతి రాములు వే బిల్లును చూపించారని, ఇట్టి వే బిల్లుపై అనుమానం వచ్చి గట్టిగా అడుగగా ఆది నకిలీ వే బిల్ అని దానిని తన ఓనర్ హైదరాబాద్ కు చెందిన కర్నాటి శివశంకర్ ఇచ్చి పంపించాడని, అలాగే రామానుజవరం ఇసుక ర్యాంపులో ఒక వ్యక్తి తనకు డిడి లేకుండా లారీని లోడ్ చేశాడని తెలపడంతో ఈ లారీని స్వాధీన పరుచుకొని సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు. తదుపరి రామానుజవరం ఇసుక ర్యాంపు నందు తనిఖీ చేయగా అక్కడ పనిచేసే టీజీఎండిసీ కి సంబంధించిన ముగ్గురు వ్యక్తులు దగ్గు నిఖిల్ దీప్ ,నాగెల్లి చందు, బుల్లెద్దు అనిల్ అనువారు అదే ర్యాంపులో సూపర్వైజర్ గా పనిచేసే సతీష్ రెడ్డి సహకారంతో జేసీబీ డ్రైవర్ ఇరగదిండ్ల ఉపేందర్ దానిని లోడ్ చేశాడని తెలిసిందన్నారు. ఈ విషయంలో మరింత లోతుగా పరిశోధించి లారీ ఓనర్ కర్నాటి శివశంకర్ గురించి తెలుసుకొని హైదరాబాద్ హయత్ నగర్ లోని తన ఇంటిని సోదా చేయగా అక్కడ నకిలీ వే బిల్లులను తయారు చేసే దానికి ఉపయోగించే లాప్టాప్, ప్రింటర్ రామానుజవరం ఇసుక ర్యాంపు కు సంబంధించిన స్టాంపులు లభించగా అతని విచారణ చేయగా ఈ నేరాన్ని



అతను అంగీకరించి, అతను యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన కిరణ్ అనే అతను నకిలీ వే బిల్లులు తయారు చేయడం నేర్పించాడని, అతను మార్చి 2023వ సంవత్సరంలో నకిలీ వేబిల్లులు తయారు చేసినందుకు వరంగల్ జిల్లా మటువాడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయి జైలుకు కూడా వెళ్లినాడని తాను కిరణ్ కలిసి పలు రీచ్లకు సంబంధించిన నకిలీ వేబిల్లులు తయారు చేసి పలుమార్లు ఇసుక రవాణా చేసినామని తెలిపినాడన్నారు. ఈ సంఘటనకు సంబంధించి లారీ ఓనర్ కర్నాటి శివశంకర్, డ్రైవర్ నాతి రాములు, హిటాచి డ్రైవర్ ఇరగదీల్ల ఉపేందర్, టీజీఎండిసి ఉద్యోగులు దగ్గు నిఖిల్ దీప్, నాగలి మధు, బొల్లేదు అనిల్ అను ఆరుగురిని అరెస్టు చేశామని, ఇ కిరణ్, సతీష్ రెడ్డి, సుర్వే శ్రీకాంత్ అనే ముగ్గురు పరారీలో ఉన్నారని త్వరలోనే వారిని కూడా పట్టుకుంటామని తెలియజేశారు. ఎవరైనా నకిలీ వే బిల్లులతో ఇసుక అక్రమ రవాణా చేయాలని చూసినా వాటిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఈ కేసులో ఇంకా కొంతమంది అరెస్టు కావలసి ఉన్నందున ఈ కేసులో ఎవరికైనా ప్రమేయం ఉంటే వారిని కూడా చేయడం జరుగుతుందని ఈ కేసుకు సంబంధించిన వివరములు గాని నకిలీ వే బిల్లుల గురించిన వివరములు గాని ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే అశ్వాపురం ఎస్ హెచ్ ఓ సెల్ నెంబర్ 8719682093 ఎస్డిపిఓ మణుగూరు సెల్ నెంబర్ 8712682006 కు తెలపాలన్నారు వారి వివరములు గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు.








## ప్రభుత్వాలు మారిన పోడు రైతుల కష్టాలు తీరడం లేదు

**- ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలి**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య**

**పినపాక, ప్రభాతవార్త, అక్టోబర్ 16:**

ప్రభుత్వాలు మారిన, దశాబ్దాలు గడుస్తున్న,పోడు వ్యవసాయం చేస్తున్న ఆదివాసీల కష్టాలు తీరడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. మండల పరిధిలోని మద్దులగూడెం గ్రామంలో దడిగల వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన హాజరైయ్యారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోడు వ్యవసాయదారులకు శాశ్వత పరిష్కారం చూపుతామని ప్రభుత్వాలు హామీలు ఇస్తున్న ఆదిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టడం లేదన్నారు. పోడు రైతుల సమస్య రోజురోజుకు తీరకపోగా, మరింత జఠిలం అవుతోందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొంతమందికి పోడు పట్టాలిచ్చినప్పటికీ అది సంపూర్ణం కాకపోవడంతో అర్హులైన గిరిజనులు, గిరిజనేతరులు తీవ్రఇబ్బందులు పడుతున్నారన్నారు. పోడు భూములలో రైతులపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలు వెంటనే ఆపాలన్నారు. పోడు భూముల్లో పంట సాగు చేస్తున్నప్పటికీ అధికారులు ట్రంచ్ కొట్టి పోడు రైతులను తీవ్ర ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం అయితే చూస్తూ ఊరుకోమన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోడు రైతుల ఓట్లు మీకు అవసరం లేదా అంటూ రాజకీయ నాయకులను ప్రశ్నించారు. గిరిజనుల జీవితాలతో ఆటలాడుకుంటే చూస్తూ ఊరుకోమన్నారు. రైతుల పక్షాన సిపిఎం పార్టీ తరఫున అండగా ఉండి పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న, మండల కార్యదర్శి దుబ్బా గోవర్ధన్, మడివి రమేష్, దడిగల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలి

**-పార్టీ స్వరం ప్రతి మూలలో వినిపించాలి**

**-అధ్యక్ష నియమాకం పరిపాలన ప్రక్రియ కాదు**

**-ఇది కేవలం రాజకీయ, సిద్ధాంత పరమైన ఉద్యమం**

**- ఏఐసీసీ పరిశీలకులు జాన్సన్ అబ్రహాం**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్16 ః**

పార్టీ పునర్ నిర్మాణం ప్రక్రియలో భాగంగా కాంగ్రెస్ కమిటీలను బలోపేతం చేయడంతో పాటు బాధ్యతాయుతమైన పార్టీ నిర్మాణాన్ని ప్రజలకు చేరువ చేయడం ద్వారానే పార్టీ స్వరం ప్రతి మూలలో వినిపిస్తుందని ఏఐసీసీ గట్టి నమ్మకంతో ఉందని, ప్రతి ఒక్కరూ పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని ఏఐసీసీ పరిశీలకులు జాన్సన్ అబ్రహాం పార్టీ విధానాలను స్పష్టిం చేశారు. సంఘటన్ సృజన్ అభియాన్ పేరిట తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ కమిటీల నియమాకం కోసం బృహత్తర కార్యక్రమాలు ప్రారంభించిన జాన్సన్ అబ్రహాం బృదం గురువారం పినపాక నియోజకవర్గంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అధితిగా హాజరయ్యారు. స్థానిక మణుగూరు ఏరియా ఇల్లందు క్లబ్లో ఆయన మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ ఇటీవల అహ్మదాబాద్లో నిర్వహించిన ఏఐసీసీ సమావేశంలో పార్టీ పున:నిర్మాణం, బలోపేతం కోసం సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఎంపికం, అధికారాలు, బాధ్యతలో సంస్కరణల ద్వారా ప్రతీకాత్మక నాయకత్వం నుంచి కృషి చేస్తూ సమర్పిత నాయకత్వం వైపు అడుగులు వేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పరిశీలకులు పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, నాయకులతో పాటు పౌరసమాజ ప్రతి నిధులతో విస్తృతంగా సంప్రదింపులు జరిపి ఉత్తమ నాయకత్వం గుర్తించడం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. ప్రక్రీయ ముగింపు నాటికి కొత్త డీసీసీ అధ్యక్షుల నియమాకం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా



జిల్లా కార్యవర్గాలను కొత్తగా పునర్వ్యవస్థీకరించి ప్రతి ఒక్కరికీ స్పష్టమైన బాధ్యతలు అప్పగిస్తామన్నారు. ప్రతి జిల్లాలో రాజకీయ వ్యవహారాల కమిటీలు ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక, రాష్ట్ర, జాతీయ అంశాలపై విస్తృతంగా చర్చలు జరపడానికి వేదికలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. డీసీసీల నియమాకం తర్వాత మండల, బ్లాక్, గ్రామ స్థాయిలో కమిటీల పునరుద్ధరణ జరుగుతుందని కార్యక్రమ ఉద్ధేశాన్ని హాజరైన ముఖ్య నేతలకు వివరించారు. కమిటీల ఏర్పాటు అంటే కేవలం పరిపానల ప్రక్రీయ కాదని దీనిని ఒక రాజకీయ, సిద్ధాంత పరమైన ఉద్యమంగా ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ఇంతకు ముందు రాహుల్ గాంధీ నాయకత్వంలో పార్టీ నిర్వహించిన భారత్ జోడో యాత్ర, భారత్ జోడో న్యాయ యాత్రల ఆత్మను కొనసాగించే ప్రయత్నమే ఈ కార్యక్రమం అన్నారు. పార్టీ శక్తిని వికేంద్రీకరించడలో భాగంగా కొత్త నాయకత్వానికి అవకాశాలు కల్పించడ అభియాన్ ప్రధాన లక్ష్యం అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ, మహిళలు, యువత పార్టీ కోసం, సిద్ధాంతం కోసం కట్టుబడి పనిచేసే కార్యకర్తలకు నియమాకాల్లో ప్రాధాన్యత ఉంటుందన్నారు. తొలుత స్థానిక ఇల్లందు క్లబ్ వద్దకు చేరుకున్న జాన్సన్ అబ్రహాం బృందానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆత్మీస్వాగతం పలికారు, వారి వెంట డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య, ఈడుపుగంటి సుబ్బారావు, సంజీవ్ ముదిరాజ్, వైసీ సాగరిక, కె. నాగేందర్రెడ్డి, మోతుకూరి ధర్మారావు, నాగసీతారాములు, నల్లపు దుర్గా ప్రసాద్, పసుపులేటి వీరబాబు, తోట దేవి ప్రసన్న, చింతిరాల రవికుమార్, పటాన్ మహ్మద్ ఖాన్, డాక్టర్ చందా సంతోష్కుమార్, తాళ్లూరి చంద్రశేఖర్ చక్రవర్తి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, పినపాక నియోజకవర్గంలోని ఏడు మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రతే లక్ష్యం...

**-సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**-మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్16ః**



ప్రజల భద్రతే లక్ష్యమని, నేరాల నియంత్రణే ధ్యేయమని, అందులో భాగంగానే ప్రజల్లోకి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ ద్వారా ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి అన్నారు. అయన గురువార మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మణుగూరు మండల కేంద్రంలోని అశోక్ నగర్లో నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎవరైనా గ్రామంలోకి కొత్త వ్యక్తులు వచ్చినా, అనుమానితులు కన్పించిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు ఉన్నా మీకు అనుమానం కలిగిన నిషేధిత వస్తువులు కన్పించినా వెంటనే పోలీస్లకు సమాచారం ఇవ్వాలన్నారు. యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా తమ జీవితాలను కాపాడుకోవాలన్నారు. ప్రధానంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి లాంటి వాటికి అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలని అన్నారు. ముఖ్యంగా ప్రజలు సైబర్ క్రైమ్పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ద్విచక్రవాహానాలపై వెళ్లేటప్పుడు ఖచ్చితంగా హెల్మెంట్ ధరించాలని అన్నారు. ఈ తనిఖీల్లో 58 ద్విచక్రవాహనాలు, ఒక ట్రాలీ, 4 ఆటోలు, మద్యంబాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు, బెల్ట్ షాపులు నడిపే నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడూళ్ల బయ్యారం, అశ్వాపురం సిఐలు వెంకటేశ్వర్లు, అశోక్రెడ్డి, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 18న బంద్కు సంపూర్ణ మద్దతు

**-పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్16 ః**

ఈనెల 18న బీసీ సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త బంద్కు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బంద్ కార్యక్రమంలో జిల్లాలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ప్రకటనలో కోరారు.

# కపాస్ కిసాన్ యాప్‌పై రైతులకు అవగాహన

## - మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్ కుమార్

ఇల్లందు రూరల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:

కపాస్ కిసా న్ యాప్ పై పత్తి రైతులు తమ పత్తి పంటను సీ సీ ఐ లో అమ్ముకొనుటకు కపాస్ కిసాన్ యాప్ పై మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్ కుమార్ అవగాహన కల్పించారు. గురువారం పట్టణంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కపాస్ కిసాన్ యాప్ ద్వారా తమ పత్తి పంటను సీ సీ ఐ లో అమ్ముకొనుటకు, స్లాట్ బుకింగ్ ఎలా చేసుకోవాలి అనే అంశంపై మార్కెట్ కమిటీ నందు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు ఇట్టి అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు.



వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు యాప్ అవగాహన కార్యక్రమంలో పాల్గొని తమ అనుమానాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎన్ శ్రీనివాసరావు, లక్ష్మయ్య, రంజిత్, మధు, రవి, సందీప్, మునీర్, లక్ష్మి, విజయ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బందును విజయవంతం చేయండి: బిఆర్ఎస్

ఇల్లందు, అక్టోబర్ 16, ప్రభాతవార్త:

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న, బీసీ సంఘాలు చేపట్టిన రాష్ట్ర బందును విజయవంతం చేయాలని బిఆర్ఎస్ నాయకులు సిలివేరి సత్యనారాయణ ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక జెకె కాలనీలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ తెచ్చిన జీవోపై హైకోర్టు స్టే ఇవ్వగా, సుప్రీంకోర్టు కొట్టేసింది అన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు కలిసి బీసీలను మోసం చేశాయన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారానికి వచ్చినప్పటినుండి ఒక్కొక్క ఎన్నికకు, ఒక్కొక్క డ్రామాకు తెరలేపుతూ ఓట్లు దండుకునేందుకు ప్రయత్నిస్తున్నదన్నారు. నాటి ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చి తీరుతామని ప్రకటించి మాట తప్పిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతం పేరుతో జీవో తీసుకొచ్చిందని ఆరోపించారు. బిల్లు ఆమోదం పొందాలంటే 9వ, షెడ్యూల్లో చేర్చి పార్లమెంట్లో బిల్లును ఆమోదించాల్సి ఉందన్నారు. ఇదంతా ఏమి చేయకుండా హడావుడిగా జీవో తీసుకువచ్చి మోసం చేయాలని ప్రభుత్వం చూసిందన్నారు. అందుకే ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న బందుకు మద్దతు తెలపాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు పరుచూరి వెంకటేశ్వర్లు, శీలం రమేష్, దాస్యం ప్రమోద్, దేవీలాల్, బండారి శీను, ధనలక్ష్మి, కటకం పద్మావతి, లలిత శారద, సుజాత, కొక్కు సరిత, గిన్నారపు రాజేష్, నీలం రాజశేఖర్, కుంట నవాబ్ తదితరులు ఉన్నారు.

### - అన్ని వర్గాలు సహకరించాలి: దిండిగాల

బీసీ రిజర్వేషన్ల కోసం ఈనెల 18న జరగనున్న బందుకు అన్ని వర్గాలు సహకరించాలని గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్ కోరారు. గురువారం ఆయన కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకులు సమావేశంలో మాట్లాడారు. బీసీ సంఘాల బందులో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యక్షంగా పాల్గొనాలని కోరారు. బీసీలకు 42 శాతం



రిజర్వేషన్లు దక్కేవరకు జరగనున్న కార్యక్రమాలన్నింటికీ అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నాయకులు ఎస్. రంగనాథ్, నబి, జబ్బార్, వాసు, కృష్ణయ్య, రాజేష్, లలిత్ కుమార్, ఉపేందర్, రామ్ లాల్ పాసి, పోశం, సర్దార్ తదితరులు ఉన్నారు.

### - బందుకు ఇన్సాఫ్ మద్దతు..

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న జరగనున్న రాష్ట్ర బంద్ కు ఇన్సాఫ్ పూర్తి మద్దతు తెలుపుతుందని ఆ సంఘ జిల్లా కార్యదర్శి ఎండి.నజీర్ గురువారం ప్రకటనలో తెలిపారు. అగ్రకుల పక్షపాతి అయిన బిజెపి సంగ్ పరివార్ ఆదేశాలను పాటిస్తున్నది అన్నారు. అందుకే తెలంగాణలో బీసీ రిజర్వేషన్లపై బిజెపి ద్వంద వైఖరి ప్రదర్శిస్తున్నదన్నారు. తక్షణమే పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటుచేసి రాజ్యాంగ సవరణ చేసి 9వ, షెడ్యూల్లో పెట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని ఆయన పేర్కొన్నారు.

### - బందుకు సంపూర్ణ మద్దతు: వంశీ

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న, జరగనున్న బందుకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ముద్రగడ వంశీ తెలిపారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దశాబ్దాలుగా బీసీలకు అన్యాయం జరుగుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. బీసీలకు రిజర్వేషన్లు దక్కేవరకు జరగనున్న కార్యక్రమాల్లో టిడిపి పాల్గొంటుందని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు రమేష్, కోటేశ్వరరావు, బాలకృష్ణ, కారు నరసయ్య, రత్నాకర్ తదితరులు ఉన్నారు.

# క్షేత్రస్థాయిలో విద్యార్థులు మొక్కల పరిశీలన

ఇల్లందు అర్బన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:

ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని వృక్ష,జంతుశాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో బి.జడ్.సి. విద్యార్థులు వారి పాఠ్య ప్రణాళిక "జీవ వైవిధ్యం పరిరక్షణ" లో భాగంగా గురువారం సుదిమళ్ళ లోని నేచర్ పార్క్ ను సందర్శించారు. పార్క్ లోని వివిధ రకాల మొక్కల గురించి వారికి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సుజాత, వృక్ష శాస్త్ర అధ్యాపకులు కృష్ణ వేణి వివరించారు. విద్యార్థులు ఊరగుట్ట నర్సరీని, టవర్ లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో వృక్ష శాస్త్ర అధ్యాపకులు పి. కృష్ణ వేణి, జంతుశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎం. వెంకటేశ్వర్ రావు, కెమిస్ట్రీ అధ్యాపకులు డాక్టర్ రాకేష్ శ్రీరాములు పాల్గొన్నారు. కెమిస్ట్రీ క్షేత్రపర్యటనలో భాగంగా విద్యార్థులు జెనెరిక్ మెడికల్ షాప్ ను సందర్శించి ఔషధాలను గురించి



తెలుసుకున్నారు. క్షేత్రపర్యటనకు అనుమతినిచ్చిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై. చిన్నప్పయ్య అటవీశాఖాధికారులకు అధ్యాపకులు విద్యార్థులు తమ కృతజ్ఞతలను తెలియచేసారు.

# బీసీల బందును విజయవంతం చేయండి

## - టేకులపల్లి మండల బీసీ సంఘాల ఐక్యవేదిక

టేకులపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త:

టేకులపల్లి మండల బీసీ ఐక్య వేదిక సమావేశం గురువారం టేకులపల్లి బోడు సెంటర్ కంద స్వామి కాంప్లెక్స్ లో ఏర్పాటుసి చేసారు.నర్సింగ్ లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో 18న రాష్ట్ర బీసీ సంఘాల ఐక్యవేదిక పిలుపుమేరకు బంద్ గురించి చర్చించి టేకులపల్లి మండలంలోని అన్ని బీసీ సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని,బీసీల ఐక్యత చాటాలని 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి తీరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ లక్ష్మయ్య,తౌజోడు భిక్షమయ్య, గాదేపల్లి రాములు, మావునూరి రమేష్, అన్నారపు వెంకటేశ్వర్లు, ధర్మపురి వీరబ్రహ్మేంద్ర చారి, పెద్ద బిక్షమయ్య, సింగం చినరాజేశ్వరరావు, కందకుంట్ల సదానందం, ఆమెడ వెంకన్న, ఆరేళ్ల కుమార్, ఆవుదుర్తి దామోదర్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# బిసి రిజర్వేషన్ కొసం 18 జరిగే బంద్‌ను జయప్రదం చేయండి

## - నోముల భానుచందర్

టేకులపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త:



బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిసి సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ( జేఏసీ ) యిచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్ ) తెలంగాణ రాష్ట్రం సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ ఒక్క ప్రకటన లో కోరారు.బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 9 ని హైకోర్టు కొట్టి వేసింది. ఈ నేపథ్యంలో లో రాష్ట్రంలో బిసి సంఘాల ఐక్య వేదిక రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్ లో యీ రిజర్వేషన్లు చేర్చడం ద్వారా దీన్ని సాకారం చేయలని డిమాండ్ తో ఈ నెల 18 న రాష్ట్ర బంద్ కి పిలుపునిచ్చింది. న్యాయబద్ధమైన ఈ బంద్ పిలుపు కి రాష్ట్రం లోని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, కుల సంఘాలు మద్దతు ఇచ్చి ఐక్యంగా పాల్గొన్ని బంద్ ను విజయవంతం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం కోరుతున్నాది.కేంద్ర ప్రభుత్వం ఈ న్యాయమైన డిమాండ్ ని రాజ్యాంగం లో తొమ్మిదో షెడ్యూల్ లో చేర్చి రాష్ట్రం లో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతున్నాం. రాష్ట్రం లో అన్ని రాజకీయ పార్టీలు శాసనసభ లో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినా ఇటు రాష్ట్ర గవర్నర్ కానీ, అటు కేంద్ర ప్రభుత్వం గాని పట్టించుకోకపోవడం వల్ల నోటి కాడి ముద్దను లాగేసుకున్నట్లు గా బిసి ప్రజలు నేడు భావిస్తున్నారు.కాబట్టి 18 న జరిగే బంద్ కు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, సంఘాలు, సంస్థలు, మేధావులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నాయి సంపూర్ణ మద్దతు తెలియజేయలని ఆయన కోరారు.

# డ్రగ్స్ పై పోలీసుల ర్యాలీ..

ఇల్లందు టౌన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :




డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని కోరుతూ గురువారం ఇల్లందులో పోలీసులు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి చంద్రబాను మాట్లాడుతూ డ్రగ్స్ కు బానిసై ఎంతో మంది యువత తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రగ్స్ నివారణకు కఠినమైన చర్యలు తీసుకుంటున్నాయన్నారు. డ్రగ్స్ రవాణా చేయడం, వాడడం నేరమని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. తల్లిదండ్రులు సైతం విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించారని కోరారు. ఎక్కడైనా డ్రగ్స్ అమ్మకాలు జరుగుతున్నా, డ్రగ్స్ ని సేవిస్తున్న పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు, టేకులపల్లి, గుండాల సిఐలు తాటిపాముల సురేష్, బత్తుల సత్యనారాయణ, టి. రవీందర్, ఎస్సైలు సూర్యం, హసీనా, రాజేందర్, శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, బోళ్ళ సూర్యం, జాఫర్, ఈసం లక్ష్మణ్, బండి ఆనంద్, సుమిత్ కోరి, కిరణ్, సిపిఐ నాయకులు బొప్పిశెట్టి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## బాణసంచా దుకాణ దారులు నిబంధనలు పాటించాలి

### ఎస్ఐ సాయి కిషోర్‌రెడ్డి

*దమ్మపేట, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):*

బాణసంచా దుకాణాలు నెలకొల్పదలచిన వ్యాపారులు పాల్వంచ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయంలో ధరఖాస్తు చేసుకొని ముందస్తుగా పోలీస్ అనుమతి పొందాలని దమ్మపేట ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో




దుకాణదారులతో సమావేశ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఎటువంటి అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలు నెలకొల్పిన వారు పట్ల చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. దుకాణాలు ఖాళీ ప్రదేశాలలో మాత్రమే నెలకొల్పాలని, ఆ ప్రదేశానికి సంబంధించి ఎన్ఓసి సర్టిఫికేట్ తప్పనిసరిగా పొందాలని, ఒక క్లస్టర్లో 50షాపులకు మించరాదని, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాలలో, కళ్యాణ మండపాలు లేదా సమావేశ కేంద్రాలలో టపాకాయల షాపులు ఏర్పాటు చేయరాదన్నారు. తాత్కాలిక టపాకాయల షాపుల్లో అగ్నికి సంబంధించిన భద్రతా చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని, పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తును పాల్వంచ డీఎస్పి కార్యాలయంలో సమర్పించాలని, ఇతర వివరాలు, మార్గ దర్శకాలు కోసం సంప్రదించవలసిందిగా పేర్కొన్నారు.

## ప్రభుత్వ స్థలంలో గుడిసెలు తొలగించాలి

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):*

ప్రభుత్వ స్థలంలో అక్రమంగా వేసిన గుడిసెలను వెంటనే తొలగించాలి అశ్వరావుపేట తహశీల్దార్ రామకృష్ణ పేర్కొన్నారు. అశ్వారావుపేట



పట్టణంలోని కెమిలాడిస్ గెస్ట్ హౌస్ సమీపంలో,20 ఎకరాల ప్రభుత్వ స్థలంలో యంగ్ ఇండియా స్కూల్‌ను నిర్మించ పోతున్నారు. ఇందులో భాగంగా దాదాపుగా రెండున్నర ఎకరాల ఇట్టి ప్రభుత్వ స్థలంలో అనధికార గుడిసెలు సుమారు 150 వరకు వెలిసాయి. గురువారం ఆ ప్రాంతానికి వెళ్ళిన తహశీల్దార్ మాట్లాడుతూ తక్షణమే వీటిని స్వచ్ఛందంగా తొలగించు కోవలసిందిగా అశ్వరావుపేట తాసిల్దార్ రామకృష్ణ ఆక్రమణదారులకు విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఎప్పుడైనా వీటిని తొలగించబడతాయని అక్కడ ఉంటున్న గుడిసె వాసులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ, పోలీసు శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషిచేయాలి

### డ్రగ్స్ బారిన పడి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు!! సిఐ నాగరాజు

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):*

అశ్వారావుపేట మండలంలో మాదక ద్రవ్యాల సమూల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు భాద్యతను నిర్వర్తించాలని సిఐ నాగరాజు పేర్కొన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మూలన కోసం గురు వారం అశ్వరావుపేట రింగ్ సెంటర్ వద్ద అవగాహన కార్యక్రమం



నిర్వహించారు. ఈ క్రమంలో సిఐ మాట్లాడుతూ చైతన్యం 2025 పేరుతో ఈ నెల రోజుల పాటు పోలీసులు చేపట్టే కార్యక్రమాలలో ప్రజలు కూడా భాగస్వాములై తమ వంతు భాధ్యతగా సహకారం అందించాలని కోరారు. మత్తుకు బానిసలుగా మారిన యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, వారిలో చైతన్యం నింపేందుకే జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అశ్వరావుపేట పట్టణంలో గంజాయి హాట్స్పాట్స్ లో నిత్యం తనిఖీలు చేపట్టడం, ఎవరైనా మత్తు పదార్థాలను సేవిస్తూ పట్టుబడితే వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం, వాహన తనిఖీలు వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా నిషేధిత గంజాయిని రవాణా చేస్తున్నట్లు గానీ, విక్రయిస్తున్నట్లు గానీ, సేవిస్తున్నట్లు గానీ సమాచారం తెలిస్తే పోలీసు వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రామ్మూర్తి, అఖిల, పాల్గొన్నారు.

## కేజీబీవీని ఆకస్మికంగా సందర్శించిన తాసిల్దార్ సుధాకర్

### భోజనం చేసి మెనూ అమలు పరిశీలన

### రికార్డులు, రిజిస్టర్లు పర్యవేక్షన

*కామేపల్లి, అక్టోబర్ 16 (ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా బాలికలతో భోజనం చేసి మెనూ అమలు ను పరిశీలించారు.అదే విధంగా రికార్డులు, రిజిస్టర్లను, స్టోర్ రూమ్ లో బియ్యం,విద్యాలయంలో పరిశుభ్రత ను పర్యవేక్షి ంచారు.పలు సలహాలు, సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆ విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ స్వాతి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## మండలాన్ని మాదక ద్రవ్య రహితంగా మార్చుదాం

### ప్రజలు భాగస్వాములు కావాలి

### నెల రోజులపాటు చైతన్యం పేరుతో ప్రజలకు అవగాహన

### దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి

*దమ్మపేట రూరల్ అక్టోబర్ 16 (ప్రభాతవార్త :*

దమ్మపేట మండలాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని దమ్మ పేట ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి అన్నారు. గురువారం మండలపల్లి క్రాస్ రోడ్ లో చైతన్యం పేరుతో మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు




మండలంలో నెల రోజులు పాటు చైతన్యం పేరుతో మాదకద్రవ్యాలపై పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలో మాదక ద్రవ్యాల సమూల నిర్మూలన కోసం జరుగుతున్న ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా పోలీసుల ఆధ్వర్యంలో గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మూలన కోసం ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగానే మండలపల్లి క్రాస్ రోడ్ వద్ద మాదక ద్రవ్య వినియోగం వలన కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. యువత మత్తుకు బానిసలుగా మారి తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని వారిలో చైతన్య నింపి యువతను సన్మార్గంలో నడిపించాలన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలకు అనుగుణంగా ఎవరైనా నిషేధిత గంజాయిని రవాణా చేస్తున్న, విక్రయించిన, సేవించిన పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మాదక ద్రవ్యాలతో పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది అన్నారు. నెలరోజుల పాటు వాహన తనిఖీలను నిర్వహిస్తామన్నారు.మాదక ద్రవ్య నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని దమ్మపేట మండలాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో బాలస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

## దమ్మపేటలో కాంగ్రెస్ సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం

### పార్టీ బలోపేతం వైపు

### కీలక అడుగు హాజరైన జిల్లా నాయకులు

*దమ్మపేట, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):*

దమ్మపేట మండలంలోని పట్వారిగూడెం చెలికాని ఆదెమ్మ ఫంక్షన్ !!హాల్‌లో అశ్వారావుపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య అధ్యక్షత వహించగా అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ఏఐసీసీ పరిశీలకులు జాన్సన్ అబ్రహాంలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ క్రమంలో నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని మరింత పునరుద్ధరించడం కొత్త నాయకత్వాన్ని ముందుకు తీసుకురావాలనే లక్ష్యంగా దేశవ్యాప్తంగా సంఘటన్ సృజన్ అభియాన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లా కాంగ్రెస్ కమిటీని చురుకైన నాయకులతో బలోపేతం చేస్తు పార్టీకి కట్టుబడి పనిచేసే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలు, మహిళలు, యువతకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో కొత్త కమిటీలు ఏర్పాటుచేసి కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలను ప్రజల దరికి చేరేలా చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమం కేవలం సంస్థాగత మార్పు కాదని ప్రజల సమస్యల పట్ల స్పందించే కాంగ్రెస్ ఉద్యమానికి కొత్త ఊపిరి పోసే ప్రయత్నమని పార్టీ పెద్దలు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకి సమయానుకూలంగా గుర్తింపు వస్తుందని ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం అవసరం

తల్లులు చిన్నారుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలిఅంగన్వాడి సూపర్వైజర్

*కారేపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త*

చిన్నారుల ఎదుగుదలకు ప్రధానంగా పౌష్టికాహారము అందించే ఆకుకూరలు కూరగాయలు తల్లులు వినియోగించాలని అంగన్వాడి సూపర్వైజర్ గీతా బాయ్ అన్నారు. మండల పరిధిలోనికొమ్ముగూడెం అంగన్వాడి సెంటర్ లో పోషణ మాసం కార్యక్రమం లో భాగంగా గురువారం తల్లుల సమావేశం ఏర్పాటు చేసి గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ ఆకుకూరలు, కూరగాయలు, బెల్లం, క్యారెట్లు, ఆలుగడ్డలు పిల్లలకు అన్ని రకాలతో కూడిన పోషకాహారాన్ని ఆహారంగా పెట్టాలని, అప్పుడే పిల్లలు ఆరోగ్యంగా పెరగడానికి అవకాశం ఉంటుందని తల్లులకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరు అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా క్రమం తప్పకుండా చిన్న పిల్లలకు పాలు, గుడ్డు, ఆకుకూరలతో కూడిన పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. గర్భిణులు కూడా అంగన్వాడి కేంద్రాలకు వచ్చి ఇక్కడ



అందించే పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. నలుగురితో కలిసి మంచి విషయాలను మాట్లాడుకుంటే పుట్టబోయే బిడ్డలు కూడా ఆరోగ్యవంతులుగా పుడతారని పేర్కొన్నారు.అదేవిధంగా 7 నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లల వరకు అంగన్వాడి కేంద్రంలో ఇస్తున్న బాలామృతం పిల్లలకి ఏ విధంగా పెట్టాలి , మునగాకు కరివేపాకు పొడి ఎలా తయారు చేసుకోవా లో వివరించారు. అనంతరం పోషకాహార ప్రదర్శన ఏర్పాటు చేసి తల్లులకి , చూపించి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు తల్లులు, గాంధీనగరం సెక్టర్అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టాలి



*వైరా అక్టోబర్ 16 (ప్రభాత వార్త)*

వైరా మున్సిపాలిటీలో లక్షల రూపాయలు ప్రజా సొమ్ము అవినీతి జరిగిందని, జరిగిన అవినీతిపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలని, బాధ్యులైన అధికారులు, ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని, అవినీతికి గురైన ప్రజల డబ్బును అంతా రికవరీ చేయాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం వద్ద అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేశారు. అనంతరం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగిన ఆందోళనలో భూక్యా వీరభద్రం,సుంకర సుధాకర్ మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ ఏర్పడిన ఏడు సంవత్సరాల కాలంలో కోట్ల రూపాయల అవినీతి మున్సిపాలిటీలో జరిగిందని,పైస్థాయి అధికారులు కఠినంగా చర్యలు తీసుకోకుండా నిరక్ష ్యంగా వ్యవహరించడంతో మున్సిపాలిటీలో అవినీతి రాజ్యమేలుతుందని వారు ఆరోపించారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల అండదండలతో కొంతమంది అధికారులు, ఉద్యోగులు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. వైరా మున్సిపాలిటీలో జరిగిన 54 లక్షల రూపాయల అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్రంగా విచారణ చేపట్టి సంబంధించిన అధికారులు,ఉద్యోగులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తూతూ మంత్రంగా విచారణ చేస్తే అవినీతిని అరికట్టలేరని అన్నారు. జరిగిన అవినీతిని ప్రజలకు తెలిసే విధంగా బహిర్గతం చేసి, అవినీతికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే అవినీతి అడ్డుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. సిపిఎం ఆధ్వర్యంలో గతం నుంచి అనేకసార్లు మున్సిపాలిటీ అవినీతి, అక్రమాలపై ఆందోళనలు, పోరాటాలు చేసామని గుర్తు చేశారు. ప్రభుత్వం, ఉన్నత స్థాయి అధికారులు వెంటనే స్పందించకుండా నిరక్ష ్యంగా వ్యవహరిస్తే సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున అవినీతిపై ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. అనంతరం వైరా మున్సిపాలిటీ కమీషనర్ గురులింగంకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు మచ్చా మణి, వైరా పట్టణ కమిటీ సభ్యులు హరి వెంకటేశ్వరరావు, పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి నరసయ్య, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, షేక్ నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, కామినేని రవి, శాఖా కార్యదర్శులు సంక్రాంతి పురుషోత్తమరావు, బెజవాడ వీరభద్రరావు, కంసాని మల్లికాంబ, ఓర్సు సీతారాములు, సీనియర్ సభ్యులు షేక్ జమాల్ సాహెబ్, కురుగుంట్ల శ్రీనివాసరావు, రుద్రాక్షల నరసింహచారి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అంటేనే..ప్రజాస్వామ్యమైన పార్టీ.



*,అక్టోబర్ 16, ప్రభాత వార్త*

:కాంగ్రెస్ పార్టీ అంటేనే క్రమశిక్షణ ప్రజాస్వామ్యమైన పార్టీ అని..కార్యకర్తల అభిప్రా యాలను నేరుగా సేకరించి జిల్లా అధ్యక్షుని ఎంపిక చేయడం గొప్ప విషయమని.. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు..నాయకుడికి అవకాశం ఉంటుందని ఏఐసీసీ అబ్జర్వర్ కె మహేంద్రన్ అన్నారు.మండల కేంద్రమైన ఏనుకూరులో కమ్మవారి కళ్యా ణ మండపంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికల ప్రక్రియ సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం భాగంగా..మూడు మండలాల నుంచి జిల్లా అధ్యక్ష పదవి ఎ న్నిక కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఐసీసీ అబ్జర్వర్ కే మహేంద్ర న్..రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ..వైరా ఇంచార్జి రవళి రెడ్డి.. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పాల్గొన్నా రు.ముందుగా కార్యకర్తలు..నాయకులు వారికి ఘన స్వాగతం పలికారు.ఈ సంద ర్భంగా మహేంద్రన్ మా ట్లాడుతూ...రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు దేశంలో మొట్ట మొదటి సారిగా రాజకీయాలలో ఎప్పుడు చూడనట్టుగా కాంగ్రెస్ పార్టీ పారదర్శకం గా జిల్లా అధ్యక్ష ఎంపిక ప్రక్రియను చేపట్టడం జరుగుతుందన్నారుఈ సందర్భంగా మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ..సామాజిక న్యాయా నికి రేవంత్ రెడ్డి నేతృత్వములోని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన తె లిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముందుం టుందని..సామాజిక న్యాయం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని ఆయ న పేర్కొన్నారు.కాంగ్రెస్ అంటేనే ఒక ఉమ్మడి కుటుంబం లాంటిదని ఒకే నిర్ణయము ఒకే పార్టీ సిద్ధాంతంతో ముందుకు వెళుతుందన్నారు.ప్రజల అభిప్రాయం వరకే కాంగ్రె స్ పార్టీ నిర్ణయం తీసుకుంటుందని ఆయన అన్నారు.అందరి అభిప్రాయం తీసుకోవ డం కోసం ఏఐసీసీ అబ్జర్వర్ కే.మహేంద్రన్ ఇక్కడ రావడం జరిగింది అన్నారు.ఏ రా జకీయ పార్టీలో లేని విధంగా రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు భారత దేశంలో మొట్ట మొదటిసారి అత్యంత పారదర్శకంగా కార్యకర్తల అభిప్రాయం సేకరించి జిల్లా అధ్య క్షుని ఎంపిక చేయడం కాంగ్రెస్ పార్టీలో జరుగుతుందని ఆయన అన్నారు.పార్టీ కోస ము కష్టపడ్డ కార్యకర్త నుంచి పెద్ద స్థాయి నాయకుల వరకు అందరూ జిల్లా అధ్యక్ష పదవికి పోటీ పడవచ్చు అని అన్నారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు అధ్యక్షులను ని యమించడం కోసం ప్రతి జిల్లాకి ఒక అబ్జర్వర్ ను..ఇన్చార్జిని నియమించడం జరి గిందన్నారు.ప్రజల నుండి వచ్చిన నాయకత్వాన్ని..ప్రజల ద్వారానే ఎంపిక చేయడ మే దీని ముఖ్య ఉద్దేశమని..ఈ స్ఫూర్తితో ఏఐసీసీ పరిశీలకులు తెలంగాణలోని ప్ర తి జిల్లాలలో నాయకులతోనే మాట్లాడి వారి అభిప్రాయం సేకరిస్తున్నారని ఆయన అన్నారు.కార్యకర్తల అభిప్రాయాలు నేరుగా సేకరించి అధ్యక్షుని ఎంపిక చేయడం.. గొప్ప విషయమని..పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు..నాయకుడికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష నియామక ప్రక్రియను ఎంతో పారదర్శకంగా నిర్వహి స్తుందని..ఏ పార్టీలో కూడా కార్యకర్తలకు స్వతంత్రం ఉండదని..కేవలం మీది కాంగ్రెస్ పార్టీకి సొంతమని ఆయన అన్నారు.ఎవరైనా అధ్యక్ష పదవికి పోటీ చేసే వాళ్ళు ఉం టే దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు.పార్టీ బలోపేతానికి అంకిత భావ ముతో పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ పట్టం కడుతుందని ఆయన అన్నారు.అనం తరం మూడు మండలాల్లోని నాయకులు.. కార్యకర్తలు ప్రజా సేకరణ కార్యక్రమంలో ఏఐసీసీ అబ్జర్వర్ ను కలిసి మాట్లాడి ఆశావాహులు దరఖాస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏన్కూరు, సింగరేణి, జూలూరుపాడు మండల అధ్యక్షులు స్వర్ణ నరేందర్,తలారి చంద్రశేఖర్, మా లోతు మంగీలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు వేముల కృష్ణ ప్రసాద్,గుత్తా వెంకటేశ్వరరావు, కొప్పుల ప్రభావతి రెడ్డి,మే డ ధర్మారావు,మంజుల,వెంకటరెడ్డి,మూడు మండలాలకార్యకర్తలు,నాయకులు,త దితరులు పాల్గొన్నారు




## క్రీడల్లో ప్రతిభ చూపిన ప్రభుత్వ గిరిజన ఆశ్రమ విద్యార్థులు

*ఏన్కూరు,అక్టోబర్ 16, ప్రభాత వార్త*



:మండల కేంద్రమైన ఏనుకూరులో రెండు రోజులపాటు నిర్వహించిన పాఠశాలల స్థా యి మండల క్రీడల్లో మండల పరిధిలోని మూల పోచారం గ్రామంలోని ప్రభుత్వ గిరి జన ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని పాఠశాల ఇం చార్జ ప్రధానోపాధ్యాయులు డియస్.నాగేశ్వరరావు..వ్యాయామ ఉపాధ్యాయురా లు ఏ.సుస్మిత మరియు డిప్యూటీ వార్డెన్ బి.రవి లు పేర్కొన్నారు.క్రీడల్లో ప్రతిభ కన బరిచిన విద్యార్థులకు పాఠశాలలో గురువారం అభినందన కార్యక్రమం ఏర్పాటు చే శారు.ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు డియస్.నాగేశ్వరరా వు మాట్లాడుతూ..క్రీడల ద్వారా విద్యార్థులు మానసిక.. శారీరక ఉల్లాసం కలిగి ఉం టారని, ఆత్మవిశ్వాసం..నాయకత్వ లక్షణాలు విద్యార్థి దశలోనే అలవర్చుకుంటార ని ఆయన అన్నారు.జోనల్ స్థాయి..జిల్లా స్థాయి క్రీడల్లో ఉన్నతంగా రాణించాలని విద్యార్థులను ఆయన కోరారు.అండర్ 17 బాలుర వాలీబాల్..అండర్14 బాలుర వాలీబాల్ లలో ప్రథమ స్థానం సాధించారని ఆయన అన్నారు.అండర్ 17 ఖోఖోలో ద్వితీయ స్థానం సాధించారని.. అథ్లెటిక్స్ లో అండర్17.. వంద మీటర్లు..200 మీ టర్ల పరుగు పందెంలో కే.దేవ ప్రథమ ద్వితీయా స్థానాలను..అండర్ 17 లాంగ్ జం ప్ యందు ప్రథమ స్థానం బి.మహేందర్.. ద్వితీయ స్థానం కే.దేవ సాధించారని ఆ యన తెలిపారు.జోనల్ స్థాయి క్రీడలకు మూలపోచారం పాఠశాల నుండి 20 మంది విద్యార్థులు ఎంపికైనందుకు ఇంచార్జ ప్రధానోపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలోని ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.రవి బి.శోభన్,కే.శ్యామల,బి.సింగ్యా,వి.రమేష్, జె. నాగేశ్వరరావు,టి.హరియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి మహిళా నేత దరఖాస్తు

*కారేపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త*

జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు మాజీ ఎంపీపీ పగడాల మంజుల గురువారం దరఖాస్తు చేసుకున్నారు.వైరా నియోజకవర్గ కేంద్రంలో ఏఐసీసీ..సంఘటన్ సృజన్ అభియాన్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుని ఎన్నిక అభిప్రాయ సమావేశం. గురువారం నిర్వహించారు. సింగరేణి మండలానికి చెందిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు మాజీ ఎంపీపీ పగడాల మంజుల జిల్లా అధ్యక్ష పదవికి చేసుకున్న దరఖాస్తును సమావేశానికి హాజరైనఏఐసిసి పరిశీలకులు మహేంద్రన్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ పార్టీ అభివృద్ధి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నియోజకవర్గ ఇన్చార్జ రవళి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ తదితరులు పాల్గొన్నారు




## అంగన్వాడి కేంద్రంలో శ్రీమంతాలు అక్షరభ్యాసాలు..

సత్తుపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త:



పోషణ మాసం సందర్భంగా సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గంగారం సర్కిల్ పరిధిలోని బేతపల్లి గ్రామంలో సిడిపిఓ మెహరీన్ నిషా బేగం ఆధ్వర్యంలో గురువారం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, అన్న ప్రాసన,అక్షరాభ్యాస, కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తక్కువ ఖర్చుతో పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను డేమానిస్ట్రేషన్ చేయడం ఆహారసమూహాలను ప్రదర్శించడం జరిగినది. ప్రతిజ్ఞ ర్యాలీ నిర్వహించి ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు అందిస్తున్నటువంటి పోషకాహార పదార్థాల గురించి పోషకాహారం గురించి పిఓ వివరించారు. ఈ కార్యక్రమంనకు సత్తుపల్లి సిహెచ్ఓ అన్నమ్మ , హెచ్ఎస్ శారా రాణి , విజయ కుమారి , సెక్టార్ సూపర్వైజర్ గంగాజలం ప్రాజెక్టు టీసీ ప్రసాద్, శిరీష, విజయ్, ఏఎన్ఎం సరోజినీ, ఆశా పాపా తల్లులు పిల్లలు సెక్టారు అంగన్వాడీ టీచర్లు హాజరైనారు.

## హాస్పిటల్ కార్మికులకు జీవో 60 ప్రకారం జీతాలు చెల్లించాలి...

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు**

సత్తుపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలపై ఇటీవల విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం హాస్పిటల్ కార్మికులకు జీతాలు చెల్లించాలని ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సత్తుపల్లి పట్టణంలోని ప్రభుత్వ హాస్పటల్ నందు పనిచేస్తున్న కార్మికులకు ఆయన చేతుల మీదగా ఏఐటియుసి సభ్యత్వాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలం పాటు పనిచేస్తున్న ఇంకా వీరిని అన్ స్కిల్డ్ వర్కర్లుగా పరిగణించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. నెలకు కనీస వేతనం రూ26,000 లు గా ప్రభుత్వం నిర్ణయించిందని. ఆ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం దురదృష్టకర విషయం అన్నారు . హాస్పిటల్లో పనిచేస్తున్న కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ వంటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ తో పాటు లైఫ్ ఇన్సూరెన్స్ కూడా కల్పించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ , జిల్లా సమితి సభ్యులు తడికమళ్ళ యోబు , బుర్రి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు .

## సత్తుపల్లి డిస్పెన్సరీ లో "గైనకాలజిస్ట్ను" నియమించాలి..

**- ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ క్రాంతి కుమార్..**

సత్తుపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త:



సత్తుపల్లి పట్టణం సింగరేణి డిస్పెన్సరీని అన్ని వసతులతో ఆధునికరించి గైనకాలజిస్ట్ డాక్టర్ ని నియమించాలని ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో జెవిఆర్ ప్రాజెక్టు అధికారి ఎన్వీఆర్ ప్రహ్లాదుకు గురువారం వినతిపత్రం అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సత్తుపల్లిలో సింగరేణి సంస్థ అనుబంధ ప్రైవేట్ ఓబీ కంపెనీలలో సుమారు 3500 మంది కార్మికులు వారి కుటుంబ సభ్యులు నివసిస్తున్నారు అన్నారు. సత్తుపల్లిలో వున్న సింగరేణి డిస్పెన్సరీ నందు ఖిగైనకాలజిస్టుఖి లేకపోవడం వల్ల కార్మికుల కుటుంబాలలో ఎవరైనా డెలివరీకి వెళ్ళాలంటే అనేక ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. డెలివరీ మెయిన్ ఆసుపత్రిలో చేసినప్పటికీ, గర్భిణిగా ఉన్న సమయంలో తరచూ ఖిగైనకాలజిస్టుఖి సలహా ప్రకారం నడుచుకోవలసి వుంటుంది. గైనకాలజిస్టు సలహా సూచనల కొరకు సత్తుపల్లి నుండి సుమారు 90 కి.మీ.ల దూరంలో వున్న కొత్తగూడెం మెయిన్ ఆసుపత్రికి తరచూ వెళ్ళడానికి ఖిగర్భిణీఖి స్త్రీలు అనేక వ్యయ ప్రయాసలకు గురవుతున్నారని క్రాంతి కుమార్ అన్నారు. కార్మికుల కుటుంబాలలో వున్న 10 సం.ముల లోపు పిల్లలకు అత్యవసర చికిత్సకు స్థానిక డిస్పెన్సరీలో ఖిపిల్లల డాక్టరుఖి ఖిఐ.సి.యుఖి లేకపోవడం వల్ల కార్మికుల కుటుంబాలు అనేక సందర్భాలలో ఆందోళనకు గురవతున్నారు.సింగరేణి సంస్థకే తలమానికంగా సత్తుపల్లి నుండి సుమారు 16 మిలియన్ టన్నులకు ఉత్పత్తి రవాణా చేస్తున్న సందర్భంగా ఉద్యోగుల సంక్షేమానికి సంస్థ కృషి చేయాలని కోరారు. సింగరేణి యాజమాన్యం , అధికారులు స్పందించి డిస్పెన్సరిని అన్ని వసతులతో ఆధునికరించి , గైనకాలజిస్ట్, చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించి ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలని క్రాంతి కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి దేవదాస్, ఐఎన్టీయూసీ బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ నాగ ప్రకాష్, రామారావు (ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ ఓసి), బాలాజీ ( ఫిట్ సెక్రటరీ కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ, జే.వి.ఆర్ సి.హెచ్.పి ) అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , నాయకులు రషీద్ , రఫీ , దావుద్ , సదానందం , పొట్టి కిరణ్ , శ్రీధర్ , వెంకటేశ్వర్లు , ఉప్పలయ్య , రాజేందర్ , సదానందం , మురళి , హాఫీజ్ , కట్ట కృష్ణ , రవి కాంత్ , రామంచి రాజయ్య , కే.రవి నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మొండి గోడలతో దర్శనమిస్తున్న కమ్యూనిటీ భవనాలు..

**- రెండు ఏళ్ళు నుంచి నిలిచిపోయిన పనులు..**

సత్తుపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త:



మారుమూలగ్రామాల్లోని ప్రజల శుభ కార్యక్రమాలు, కుల సమావేశాలు, తదితర అవసరాల కోసం గత బిఆర్ఎస్ పాలనలో మంజూరు చేసి నటువంటి కమ్యూనిటీ భవనాలు నిర్మాణాలు పూర్తి కాకుండా అసంపూర్తిగా నిలిచిపోయి దర్శనం ఇస్తున్నాయి. ఆనాడు ఒక్కొక్క కమ్యూనిటీ భవన నిర్మాణానికి డీఎంఎఫ్టి నిధుల నుంచి ఒక్కో భవనానికి రూ పాతిక లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారు. నిర్మాణాలు జరుగుతున్న సమయంలో ఎన్నికల షెడ్యూలు విడుదల కావడం, వీటికి మంజూరైనటువంటి నిధులు కొన్ని భవనాలకు కొంత మేర బిల్లులు ద్రాకాగా మరికొన్ని భవనాలకు బిల్లులు ఆగిపోవడం వల్ల ఈ భవనాలు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఈ సమయంలోనే బిఆర్ఎస్ ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో పూర్తిస్థాయిలో అట్టి నిర్మాణాలు నిలిచిపోయి గత రెండేళ్ల నుంచి పనులు ముందుకు సాగక మొండి గోడలుగా దర్శనమిస్తున్నాయి.ఎండిఓ కి ఫిర్యాదు చేసిన మధుమోహన్ రెడ్డి బృందం..సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలోని అత్యధికంగా బీసీ కులాలకు చెందినవారు జలగం నగర్ 1,2, ప్రాంతంలో నివసిస్తున్నారు. ఈ కులాలవారుకు గత పాలనలో పాతిక లక్షల రూపాయలతో మంజూరైన బీసీ కమ్యూనిటీ హాలును నిర్మాణాలు చేపట్టారు. అట్టి నిర్మాణాలు పూర్తిగా కాకుండా నిధులు మింగేసారే తప్ప పనులు మాత్రం అసంపూర్తిగా వదిలేసారని కాంగ్రెస్ మండలా యువ నాయకుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) సహచరులు కోలగట్ల చెన్నకేశవరావు, కావేటి అప్పారావు ,కోటమర్తి జవహర్లాలు, చిమట వెంకటేశ్వర్రావులు, గురువారం సత్తుపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఎండిఓ సిహెచ్ నాగేశ్వరరావుకు అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ భవనం తీరును ఫోటోలతో సహా వినత పత్రం అందించారు. అసంపూర్తిగా మిగిలిపోయిన కమ్యూనిటీ హాల్ను ఏ అవసరం కోసం అయితే నిర్మాణాలు చేపట్టారోదాన్ని పూర్తి చేసి బీసీ కులస్తులందరకు ఉపయోగపడేలా చేయాలని మధుమోహన్ రెడ్డి సన్నిహితులు ఎండిఓని కోరారు. మండలంలో కమ్యూనిటీ హాల్లో ఇదేవిధంగా రామ గోవిందపురం, పాకలగూడెం, సదాశివుని పాలెం, సిద్దారం, తుంబురు తదితర గ్రామాల్లో దాదాపు పది వరకు అసంపూర్తిగా నిలిచిపోయి దర్శనం ఇస్తున్నాయని ఆయా గ్రామాల ప్రజల నుంచి ఆరోపణలు వస్తున్నాయి. అసంపూర్తిగా పై గ్రామాల్లో మిగిలిపోయి ఉన్న కమ్యూనిటీ భవనాలను పూర్తి చేసి ప్రజలకు అందించాలని ఆయా గ్రామ ప్రజలు ఉన్నతాధికారులను కోరుతున్నారు. మిగిలిపోయిన కమ్యూనిటీ భవనాలు విషయం గురించి ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తానని ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు వారికి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## అయ్యప్ప ఆలయంలో అన్నప్రసాదాన్ని ప్రారంభించిన ఏసీపీ దంపతులు

సత్తుపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త :



సత్తుపల్లి పట్టణ శివారు జేవియర్ పార్క్ ఎదురుగా ఉన్న శ్రీ హరిహరాత్మగా అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములు ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించారు.శ్రీ హరిహరాత్మగా అయ్యప్ప స్వామి దేవాలయం కు కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు దంపతులు గురువారం హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈరోజు నుంచి నవంబర్ 30వ తేదీ వరకు దీక్షాదారులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏసిపి అనిశెట్టి రఘు దంపతులు ప్రారంభించారు. దుద్దిపూడి గ్రామానికి చెందిన చీపి రాధాకృష్ణ గురుస్వామి దీక్షాదారులకు అన్నప్రసాద చేయగా, 360 మంది స్వాములు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు దోసపాటి అమరలింగేశ్వర రావు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఆలయ ప్రాంగణంలో భక్తుల సహకారంతో దీక్షదారులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి బొంతు శ్రీనివాస్, కోశాధికారి గుండు ఉమామహేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు ద్రోణంరాజు మల్లికార్జునశర్మ, మాజీ అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు దురిశెటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గుడిమెట్ల సోమేశ్వరరావు, సహాయ కోశాధికారి ఇమ్మనేని శ్రీనివాస్, అన్న ప్రసాదం ఇంచార్జ్ భీమిశెట్టి శ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు వడ్లపట్ల ఫణి కుమార్, గాదె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలో పోతురాజు చూపిన ప్రతిభ

**- పోతురాజు రచన "నాన్నే నాహీరో" పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే..**

సత్తుపల్లి అక్టోబర్ 16 ప్రభాతవార్త:

సత్తుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతూ విద్యార్థి దశలోనే అద్భుతమైన కథలు రాసి ఆవుల పోతురాజు నేటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలివాడనిఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు.గురువారం సత్తుపల్లిలోగార్లపాటిబొల్లేపల్లి ట్రస్ట్ ప్రచురించిన పోతురాజు బాల సాహిత్య రచన ఖినాన్నే నాహీరోఖిపుస్తకాన్ని ఎమ్మెల్యే దంపతులు రాగమయి దయానంద్ఆవిష్కరించారు.పిల్లల లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించినట్లయితే పోతురాజు వంటి ఆణిముత్యాలు సమాజానికి అందుతారని ఆమె అన్నారు. పేదరికం సృజనాత్మక శక్తికి అడ్డు కాదని,గుడారంలో నివసించినా తన రచనా ప్రతిభను సమాజం గుర్తించేలా పోతురాజు కృషిచేసాడని అభినందించారు. ప్రతిభ గల పేద విద్యార్థులకు ప్రభుత్వ వరంగా అండగా ఉంటామని తెలిపారు. పోతురాజును తల్లి తిరుపతమ్మను, పోతురాజును ప్రోత్సహించిన తెలుగు ఉపాధ్యాయిని ఎం.రమాదేవి, ఎన్.సి.హెచ్. వెంకటాచార్యులు దంపతులను, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోందు షేక్,ప్రచురణ చేసిన గార్లపాటి బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు లను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆషా డైరెక్టర్ రామిశెట్టి శ్రీనివాసరావు, పసుపులేటి నాగేశ్వరరావు, మహమ్మద్ షాకీర్ హుస్సేన్, గోలి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పోషక ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం పొందండి

### నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య వెల్లడి

*నేలకొండపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:*

పోషక ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య వెల్లడించారు.అంగన్వాడీ కేంద్రాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. గురువారం చెరువుమాధారం గ్రామం నందు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణమాసం కార్యక్ర మంను విజయవంతంగా నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల నుంచి ప్రత్యేకంగా తయారు చేసిన వంటకాలను ప్రదర్శించారు. 10 మంది గర్భిణీలకు సీమంతం, 10 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం, ముగ్గురు చిన్నారులకు అన్నప్రసాన్న కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యం. యర్రయ్య మాట్లాడుతూ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అందించే పోషకాహారాల వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నట్లు చెప్పారు. అంగన్వాడి కేంద్రాలను బలోపేతం . చేసేందుకు ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు, సీడీపీవో కవిత, ఏసీడీపీవో రత్నకుమారి, సూపర్వైజర్స్ పి. నాగమణి, పార్వతీ, స్థానిక పిహెచ్ సి వైద్యాధికారి శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ సేవాదళ్ కన్వీనర్ బచ్చులకూరి నాగరాజు, అంగన్వాడీ టీచర్లు బీ.కోటేశ్వరీ, శారధ, బచ్చులకూరి నిర్మల, వడ్లమూడి నాగమణి, మేరీ, ధనలక్షి ్ర, కల్పన, వడ్లమూడి ఉమ, విజయలక్షి ్ర తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్యదర్శి పై తప్పుడు ప్రచారం చేస్తే సహించం

### గ్రామ సభలో ఎంపీవో సమక్షంలో గ్రామస్తుల ఏకగ్రీవ తీర్మానం

*నేలకొండపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:*

చెన్నారం గ్రామ పంచాయతీ కార్యదర్శి పై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదనిఆగ్రామస్తులు హెచ్చరించారు.చెన్నారం పంచాయతీ కార్యదర్శి రవి పై సోషల్ మీడియా, వివిధ పత్రికలలో తప్పుడు ప్రచారం చేయటంతో గురువారం ఆ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ బహిరంగ విచారణను నిర్వహించారు. స్థానిక మండల పంచాయతీ అధికారి సి. హెచ్.శివ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభ కు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. కేవలం వ్యక్తిగత కక్షలు పెట్టుకుని వారి స్వార్ధం కోసం తప్పుడు కథనాలు, సోషల్ మీడియా లో ప్రచారం చేస్తున్నారని గ్రామస్తులు మండిపడ్డారు. చేసిన ఆరోపణల పై రుజువు చూపకుంటే లీగల్ గా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. పంచాయతీ కార్యదర్శి ని బ్లాక్ మెయిల్ చేసే వారి పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. తప్పుడు ప్రచారం చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని ఏకగ్రీవంగా వారు తీర్మానం చేశారు. అనంతరం, పంచాయతీ కార్యదర్శి స్థానిక పోలీస్ స్టేషన్ లో సదరు వ్యక్తుల పై ఫిర్యాదు చేశారు. ఈ గ్రామ సభలో చెన్నారం సొసైటీ చైర్మన్ వందనం నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ మస్తాన్, సొసైటీ మాజీ చైర్మన్ చింతనిప్పు సైదులు, గ్రామ పెద్దలు మాను కోండ వెంకటేశ్వరరావు, మధార్, నల్లమల్ల వెంకటేశ్వరరావు, తోళ్ల వెంకన్న, గంజికుంట్ల ఉపేందర్, గంటేల కుమార్. ఆవుట మధు పాల్గొన్నారు.



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకై పోరాడాలి

### సీపీఐ, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్, న్యూడెమోక్రసీ నాయకుల వెల్లడి

### కూసుమంచి మండలకేంద్రంలో వామపక్ష పార్టీల సమావేశం

*కూసుమంచి, అక్టోబర్ 16 (ప్రభాతవార్త) :*

బీసీ రిజర్వేషన్ల సాధనకు వివిధ బీసీ సంఘాలతో ఏర్పడిన బీసీ ఐక్య కార్యాచరణ కమిటీఖి (బీసీ జేఏసీ) ఖిబంద్ ఫర్ జస్టిస్ఖి 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు కూసుమంచి మండలకేంద్రంలో సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని, వామపక్ష పార్టీల నాయకులు మల్లేష్ , ఐ వెంకన్న, చాపల సత్యనారాయణలు తెలిపారు. కూసుమంచి మండలకేంద్రంలో గురువారం వామపక్ష పార్టీల సమావేశంలో వారు మాట్లాడుతూ...బీసీ రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బీసీ బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సి న బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద ఇటీవల హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే ఆగిపోయాయన్నారు. రిజర్వేషన్లు బీజేపీ కులతత్వ, మనువాద పార్టీ అయినందున, కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలని, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు రావాల్సి న హక్కులన్నింటినీ కాలరాస్తున్నదని ధ్వజమెత్తారు. బీసీల పట్ల బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే 9 షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బీసీల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈడబ్ల్యూఎస్) రిజర్వేషన్ వర్తింపులో ఈ పరిమితిని ఇప్పటికే దాటి పోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. కేంద్రంలో అధికారంలో బీజేపీ ఉండడం వల్లనే ఈ రోజు ఈ రిజర్వేషన్లు అమలు కాని పరిస్థితి ఏర్పడిందని, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే రాష్ట్రంలో, మోడీని ఒప్పించి పార్లమెంటులో బిల్లు పెట్టి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీయూసీఐ నాయకులు నామాల ఆజాద్, సీపీఐ నాయకులు మట్టే లింగయ్య, పాల్గొన్నారు.



## ఘనంగా ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ జన్మదిన వేడుకలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు చావా చిన్న వెంకటేశ్వరరావు

*తిరుమలాయపాలెం అక్టోబర్ 16 (ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గురువారం తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనుచరుడు, ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి ముఖ్య ఆత్మీయుడు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ఆయన అభిమానులు మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చావా చిన్న వెంకటేశ్వరరావు చేతుల మీదగా కేక్ కట్ చేసి వచ్చిన ప్రతి ఒక్కరికి స్వీట్లు పంచారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ మద్దెలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రాము మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, బత్తుల రవికుమార్ సొసైటీ డైరెక్టర్ జడల రమేష్, తాటికొండ కిరణ్, సిరిగద్దె ఉపేందర్, గుగ్గిళ్ళ అంబేద్కర్ కో ఆప్షన్ షేక్ సైఫుద్దీన్, పొట్ల కిరణ్ మాజీ సర్పంచ్ సంద్ర వెంకన్న పత్తి నాగేశ్వరరావు మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్, వెన్నం సుధాకర్ రెడ్డి, సోమనబోయిన మహేష్ తిమ్మిడి వెంకట్ జాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.






## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి.....

### మండలంలో అసంపూర్తిగా ఉన్న రోడ్లను వెంటనే పూర్తి చేయాలి.....

### బీసీ రిజర్వేషన్ సాధనకై నేడు నిరసన....

### సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్...

*ఏదులాపురం మున్సిపాలిటీ, అక్టోబర్ 15 ప్రభాతవార్త:*

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్లో సీపీఎం ఖమ్మం రూరల్ మండల విస్తృత స్థాయి సమావేశం పెండ్యాల నాగేశ్వరరావు అధ్యక్షతన గురువారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బండి రమేష్ మాట్లాడుతూ...బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లును గవర్నర్ సంతకం పెట్టకుండా అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు.బీసీ రిజర్వేషన్ బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.ప్రధానమంత్రి మోడీ తాను బీసీనని చెప్పుకుంటూ అధికారం చేపట్టిన ఈ 11 ఏళ్లలో బీసీలకు ఏం న్యాయం చేశాడో చెప్పాలని డిమాండ్ చేశారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తున్నదని విమర్శించారు.బిజెపికి బీసీల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా దేశవ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఖమ్మం రూరల్ మండలంలో అనేక రోడ్లు అసంపూర్తిగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలోని మంగళగూడెం నుంచి పల్లెగూడెం,కామంచి కల్ నుంచి ఖమ్మం,అలాగే పల్లెగూడెం నుంచి నాయుడుపేట వరకు గల రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయని నిత్యం వేల వాహనాలు తిరిగే ఈ రహదారుల వెంట రోడ్లు అసంపూర్తిగా ఉండడంతో దుమ్ము,ధూళి లేచి వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారని మంత్రి పొంగులేటి,అధికారులు రోడ్లను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఖమ్మం రూరల్ మండలంలో అనేక సమస్యలు తాండవం చేస్తున్నాయని మంత్రి పొంగులేటి దృష్టి సారించి మండలంలో సమస్యలు పరిష్కరించాలన్నారు లేని పక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగురీతిలో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.బీసీ రిజర్వేషన్ల సాధన కొరకు నేడు శుక్రవారం ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ లో సీపీఎం ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఉంటుందని,ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండలంలోని సీపీఎం శ్రేణులను,అభ్యుదయ వాదులను,బీసీలను కోరారు.ఈ సమావేశంలో రూరల్ మండల కార్యదర్శి ఊరడి సుదర్శన్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు నండ్ర ప్రసాద్,బషీరుద్దీన్,మండల కార్యదర్శి వర్గ సభ్యులు పొన్నెకంటి సంగయ్య,నందిగామ కృష్ణ,వడ్లమూడి నాగేశ్వరరావు,ప్రతాపనేని వెంకటేశ్వర్లు,పెండ్యాల సుమతి,తోట పెద్ద వెంకటరెడ్డి,మండల కమిటీ సభ్యులు యామని ఉపేందర్,మడిపల్లి వెంకన్న,జక్కంపూడి కృష్ణ,ధనియాకుల రామయ్య,ఆర్వపల్లి శ్రీను,వరగాని మోహన్ రావు,చామకూరి రవీందర్,పొన్నెకంటి అనీష్,దుండిగల వెంకటేశ్వర్లు,ఏటుకూరి ప్రసాద్ రావు,పాపిట్ల సత్యనారాయణ, పొన్నం వెంకటరమణ, శాఖ కార్యదర్శులు దొడ్డ వెంకటప్పయ్య,వరగాని వెంకటేశ్వర్లు,గుద్దటి నాగయ్య,రేగళ్ల రాములు,మందాటి కృష్ణారెడ్డ,కత్రం ఉపేందర్,కొప్పుల ఉపేందర్,మద్ది వెంకటరెడ్డి,పొన్నం భాస్కర్,కస్థల ఆంథోని,ఏపూరి వర కుమార్,కర్లపూడి వెంకటేశ్వర్లు,ఏటుకూరి సతీష్,ఏటుకూరి పద్మ,శానం వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**బి.ఎల్.ఓ. లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి**

**ఓటర్ ఐడి కార్డుల పంపిణీ వెంటనే పూర్తి చేయాలి**

**ఓటరు జాబితా సంబంధించి పలు అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ**



**ఖమ్మం అక్టోబర్ 16, ప్రభాత వార్త :**
పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు.జిల్లా కలెక్టర్లతో గురువారం రాష్ట్ర సీఈఓ సుదర్శన్ రెడ్డి, ఓటర్ జాబితా సంబంధించి పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.బూత్ స్థాయి అధికారుల నియామకం, నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాలపై కలెక్టర్ లకు సీఈఓ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటర్ జాబితా సంబంధించి పెండింగ్ దరఖాస్తులు ఎక్కడైనా ఉంటే కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల కమీషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పెండింగ్ ఫారం 6, 7, 8 దరఖాస్తులకు సంబంధించి, నోటీస్ పీరియడ్ జారీ చేసిన 7 రోజుల లోగా పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో ప్రతి పోలింగ్ బూత్ కు బూత్ స్థాయి అధికారి (బి.ఎల్.ఓ.) నియామకం పూర్తి కావాలని, బిఎల్ఓ లకు ఐడి కార్డులు జారీ చేయాలని అన్నారు. నూతన ఓటర్లకు ఓటర్ ఐడి కార్డుల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులతో మాట్లాడుతూ.. స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ 2002 లో పేరు నమోదు కాకుండా మిస్ అయిన ఓటర్లు జిల్లాలో ఎంతమంది ఉంటారో పరిశీలించి నివేదిక




తయారు చేయాలని అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ క్యాటగిరి బి, సి, డి ఫీల్డ్ లెవల్ పరిశీలించి రికన్సైల్ చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహారావు, వైరా తహసీల్దార్ కెవి. శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, డి.టి. అన్సారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్‌కు భారీ ఆదాయం

**చిన్న వ్యాపారులకు మాత్రం ఆర్థిక భారం.**

**ఖమ్మం సిటీ బస్టాండ్ ఎదురుగా వీధి వ్యాపారుల ముగిసిన వివాదం.**

**రూ.10వేలు డిపాజిట్ పై అంగీకారం - కమిషనర్ స్పష్టం.**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త అక్టోబర్ 16:**
ఖమ్మం నగరంలోని సిటీ బస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణంలో గత కొన్ని రోజులుగా నెలకొన్న వివాదం చివరికి ముగిసింది. ఈ ప్రాంగణంలో దుకాణాలు కేటాయించిన వ్యాపారులు, అధికారులు మధ్య డిపాజిట్ మొత్తంపై తలెత్తిన విభేదాలు, చివరికి మున్సిపల్ కమిషనర్ జోక్యంతో సద్దుమణిగాయి.వీధి వ్యాపారుల ప్రాంగణంలో ప్రతి దుకాణానికి రూ.10వేలు డిపాజిట్ కట్టాలని అధికారులు ఆదేశించిన సంగతి తెలిసిందే. అయితే దీనిపై చిన్న వ్యాపారులు తీవ్రంగా స్పందించారు. "మేమంతా రోజువారీ కూలీ లా వ్యాపారం చేసే వాళ్లం. రోజుకు రెండు మూడు వందలు వచ్చినా చాలు అనుకునే స్థితి. అలాంటప్పుడు రూ.10వేలు డిపాజిట్ పెట్టమంటే ఎలా సాధ్యం అవుతుంది?" అని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యాపారులు మొదటగా రూ.5వేలు వరకు మాత్రమే చెల్లించగలమని ప్రతిపాదించగా, మెప్మా అధికారులు ఈ సడలింపుకు ఒప్పుకోలేదు. "కార్పొరేషన్ నిర్ణయం ఏకరీతి. అందరూ ఒకే మొత్తాన్ని చెల్లించాలి" అని స్పష్టం చేశారు. దీంతో పరిస్థితి కఠినమైంది. వ్యాపారులు ఆగ్రహంతో చర్చలు జరపగా, చివరికి విషయం కమిషనర్ అభిషేక్ ఆగస్త్య




ఐఏఎస్ దృష్టికి చేరింది.

### కమిషనర్ జోక్యంతో పరిష్కారం!!

గురువారం వీధి వ్యాపారుల ప్రతినిధులు కమిషనర్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు. మేము పెద్ద వ్యాపారులు కాదు సార్, ఇంత మొత్తంలో డిపాజిట్ కట్టడం కష్టంగా ఉంది" అని వినతి పెట్టారు. దీనిపై స్పందించిన కమిషనర్ అభిషేక్ ఆగస్త్య మాట్లాడుతూ, "ఇది కార్పొరేషన్ నిర్ణయం. ఇప్పటికే సగం మంది వ్యాపారులు రూ.10వేలు చెల్లించారు. మిగిలిన వారు కూడా తప్పనిసరిగా చెల్లించాలి" అని స్పష్టం చేశారు.కమిషనర్ ఈ మాటలతో చివరికి వ్యాపారులు చేసేదేం లేక అంగీకరించారు. "సరే, క్రమబద్ధంగా వ్యాపారం కొనసాగించడానికి అయినా చెల్లించుకుందాం" అంటూ చాలా మంది వ్యాపారులు డిపాజిట్ కట్టడానికి ముందుకొచ్చారు. దీంతో పలువురు వ్యాపారులు బాహ్య వనరుల నుండి అప్పు తీసుకుని డిపాజిట్ చెల్లించేందుకు సిద్ధమయ్యారు.

### వ్యాపారుల ఆవేదన

వీధి వ్యాపారులు మాత్రం దీనిపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "మేము పేద వాళ్లం. ఒక రోజు వ్యాపారం చేసుకున్నా రెండు మూడు వందలు వస్తాయి. అదే మొత్తంలో ఇల్లు ఖర్చులు, పిల్లల స్కూల్ ఫీజులు, కిరాణా వస్తువులు కొనడంలో అయిపోతుంది. ఇప్పుడు 10వేలు డిపాజిట్ పెట్టమంటే మేమెలా పెట్టగలం?" అని బాధపడుతున్నారు. కొందరు అధిక వడ్డీతో అప్పు తీసుకుని డిపాజిట్ కట్టాలని ప్రయత్నిస్తున్నారు. "10వేలు కోసం వడ్డీకి అప్పు తీసుకుంటే రోజూ సంపాదించిన రెండు మూడు వందలు వడ్డీకే పోతున్నాయి" అని ఒక వ్యాపారి గోడు వ్యక్తం చేశాడు.

### కార్పొరేషన్ కు ఆదాయం - వ్యాపారులకు భారం!!

డిపాజిట్ వసూలుతో కార్పొరేషన్ కు మంచి ఆదాయం లభించనుంది. వీధి వ్యాపార ప్రాంగణంలో వందలాది దుకాణాలు ఉండటంతో, ఒక్కో దుకాణం నుండి రూ.10వేలు చొప్పున తీసుకుంటే లక్షల్లో ఆదాయం వస్తుంది. ఈ మొత్తాన్ని కార్పొరేషన్ అభివృద్ధి పనులకు వినియోగించనున్నట్లు సమాచారం. అయితే పేద వ్యాపార వర్గాలపై ఇది భారంగా మారిందని పలువురు స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

### కార్పొరేషన్ నిర్ణయం సరికదా?" అనే చర్చ

ఇదే నేపథ్యంలో నగరంలో చర్చ మొదలైంది. "కార్పొరేషన్ కు ఆదాయం రావడం మంచిదే కానీ, పేద వ్యాపారులను ఇబ్బంది పెట్టే విధానం కరెక్ట్ కాదు. ప్రభుత్వం పేదవారిని ఆదుకోవాలి కాని, ఇలాంటివి ఒత్తిడి చేయకూడదు" అని కొందరు సామాజిక కార్యకర్తలు వ్యాఖ్యానిస్తున్నారు.అయితే అధికారుల వాదన మాత్రం వేరే విధంగా ఉంది. "ఇది శాశ్వత ప్రాంగణం. ప్రతి ఒక్కరికీ సమాన నిబంధనలే ఉండాలి. డిపాజిట్ మొత్తాన్ని తిరిగి కూడా పొందొచ్చు. కాబట్టి ఇది వ్యాపారుల సురక్షి త ప్రయోజనానికి కూడా ఉపయోగపడుతుంది" అని అధికారులు చెబుతున్నారు.అంతిమంగా, కమిషనర్ స్పష్టతతో వివాదం తాత్కాలికంగా సద్దుమణిగింది. కానీ వ్యాపారుల గుండెల్లో మాత్రం ఆర్థిక ఒత్తిడి కొనసాగుతూనే ఉంది. డిపాజిట్ కట్టిన తర్వాత కూడా వ్యాపారం సాగించడమే పెద్ద సవాలుగా



# నేర దర్యాప్తులో ఆధారాలు చాలా కీలకం

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త**
నేర దర్యాప్తులో ఆధారాలు చాలా కీలమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ కమిషనర్ కార్యాలయ ఆవరణలో గల భవనంలోని ఆధునికరించిన ఫింగర్ ఫ్రింట్ యూనిట్ కార్యాలయాన్ని గురువారం పోలీస్ కమిషనర్ సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. నేర పరిశోధనలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుంటూ, ఫింగర్‌ప్రింట్ యూనిట్లలోని కార్యాచరణను వేగవంతం చేయడానికి ఆటోమేటెడ్ సిస్టమ్‌లను ఉపయోగిస్తున్నారని అన్నారు.పోలీసు శాఖలో ఫింగర్‌ప్రింట్ యూనిట్ అనేది వేలిముద్రల శాస్త్రీయ విశ్లేషణ ద్వారా నేరాలను పరిష్కరించడానికి మరియు అనుమానితులను గుర్తించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. క్రైమ్ సీన్ నుంచి వేలిముద్రలు సేకరించడం, అనుమానితుల వేలిముద్రలను రికార్డులతో సరిపోల్చడం, మరియు నేర పరిశోధనలో సహాయం చేయడం వంటి కీలక భాద్యతలు నిర్వహిస్తున్నారని అన్నారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా !!అర్డర్ ప్రసాద్ రావు, ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, క్లూస్ టీమ్ ఇన్స్పెక్టర్ నరేష్, ఆర్ ఐ కామరాజు, సురేష్, ఇన్స్పెక్టర్ బాలాజీ పాల్గొన్నారు.

# సంస్థ ప్రగతే ధ్యేయం

**రూ. 1.45 కోట్ల వ్యయం ఎల్ 45 లేత్ మెషిన్**

**ప్రారంభించిన జిఎం(ఈ!!ఎం) దామోదర రావు**

**కొత్తగూడెం, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**





సంస్థ ప్రగతే ధ్యేయం గా పనిచేసే ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ బలరామ్ ఆదేశాల మేరకు డైరక్టర్(ఈ!!ఎం) ఎం.తిరుమల రావు సూచనల మేరకు రూ.1.45 కోట్ల వ్యయం గల ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపుదిద్దుకున్న ఎల్45 లేత్ మెషిన్ ను ప్రారంభించుకోవటం చాలా సంతోషకరం అని సెంట్రల్ వర్క్ షాప్ జిఎం(ఈ!!ఎం) ఎన్.దామోదర రావు అన్నారు. సింగరేణి కార్పొరేట్ పరిధి లోని సెంట్రల్ వర్క్ షాప్ నందు ఏర్పాటు చేసిన అత్యాధునిక ఎల్ 45 లేత్ మెషిన్ ను గురువారం నాడు ప్రారంభించారు. ఈ సంధర్భముగా జిఎం మాట్లాడుతూ... ఈ యంత్రం సహాయం తోఅత్యంత వేగం, కచ్చితత్వంతో కూడిన బొగ్గు ఉత్పత్తి రవాణా లో వాడే డ్రమ్ము హబ్బులు, ఫ్యాన్ సాఫ్ట్ లను తక్కువ సమయంలో ఎక్కువ ఉత్పత్తిని తయారు చేయడంలో సహాయపడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమములో ఏజిఎం(ఈ!!ఎం) మెయిన్ వర్క్ షాప్ పి.రాజీవ్ కుమార్, అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, అప్రెంటిస్ విద్యార్ధులు పాల్గొన్నారు.